# బోథ్ అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధం

- భోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోడ్డు గంగారెడ్డి
- స్థానిక సంస్థల ఓటమి భయంతోనే కట్టుకథలు అల్లుతున్న బోథ్ శాసనసభ్యులు
- చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే కోటాలో ఇందిరమ్మ ఇల్లు ఎందుకు ఇవ్వలేదు..??
- బోథ్ సుందరీకరణ-సెంట్రల్ లైటింగ్ కి అప్పటి జిల్లా ఇన్చార్జ్ మంత్రి అనుమతి
- రెవెన్యూ డివిజన్, డిగ్రీ కళాశాల, ఫైర్ స్టేషన్, గ్రంథాలయం తెచ్చే బాధ్యత మాదే

4లో

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
మంగళవారం 14 -10-2025 | పేజీలు: 16



# మాకిడి గ్రామంలో విషాదం

## మద్యానికి బానిసై పురుగుల మందుతాగి వ్యక్తి మృతి
## పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేసిన కుటుంబ సభ్యులు
## కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు



**సిర్పూర్ (టి) అక్టోబర్ 13, ప్రజా జ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండల కేంద్రంలోనిమాకిడి గ్రామానికి చెందిన తంగ్రే బాలాజీ కుటుంబంలో విషాద ఛాయలు అమలుకున్నాయి సిర్పూర్ (టి) ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం తంగ్రే బాలాజీ గత పది రోజుల నుండి మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఈరోజు ఉదయం 8 గంటల ప్రాంతంలో పురుగుల మందు తాగి మృతి చెందారని ఎస్ఐ సురేష్ తెలిపారు.మృతి చెందిన తంగ్రే బాలాజీ కు భార్య ఇద్దరు పిల్లలు కలరు. కుటుంబ సభ్యుల రోధనతో వారి కుటుంబంలో విషాదఛాయ అమలుకున్నాయి కుటుంబ యజమాని మృతి చెందడంతో కుటుంబ పోషణ భారంగా మారి దిక్కుతోచని స్థితిలో భార్య పిల్లలు ఉన్నారు. ప్రస్తుతం వారి కుటుంబానికి పెద్దదిక్కు లేకుండా పోయిందని మృతి చెందిన బాలాజీ భార్య రేఖ రోదిస్తూ తెలిపారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సురేష్ తెలిపారు.

# పత్తి కొనుగోళ్లకు సమాయత్తం..



## జిల్లాలో 11 సెంటర్ల ఏర్పాటుకు సన్నాహాలు

- నవంబరు మొదటివారంలో ప్రారంభంకానున్న కొనుగోళ్లు
- గత ఏడాదితో పోల్చితే దిగుబడి తగ్గుతుందని అంచనా
- అతివృష్టి, యూరియా కొరతే కారణం
- మద్దతు ధరపైనా రైతుల అసంతృప్తి

2లో

వానాకాలం సీజన్‌కు సంబంధించి పత్తి కొనుగోళ్లకు ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. సీసీఐ ద్వారా జిల్లాలో ఈ సీజన్‌లో మొత్తం 11 సెంటర్లు ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. తాండూరు మండలంలో నాలుగు, చెన్నూరులో ఆరు, లక్షెట్టిపేటలో ఒక కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. నవంబరులో పత్తి పంట ఏరే సమయం కావడంతో అదే నెల మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ప్రజావాణి అర్జీలు సత్వరమే పరి ష్కరించాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా
## ప్రజావాణిలో121 దరఖాస్తులు



**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి )**

ప్రజావాణిలో వచ్చే అర్జీలను తక్షణమే పరిశీలించి పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావే శ మందిరంలో ఆయా మండ లాలనుండి వచ్చిన అర్జీ దారు ల నుండి అర్జీలను జిల్లా కలెక్ట ర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి,

మిగతా 2లో

# పత్తి కొనుగోళ్లకు సమాయత్తం



మంచిర్యాల: జిల్లా వ్యాప్తంగా వానాకాలం పత్తి సీజన్‌కు సంబంధించి 1,61,193 ఎకరాల్లో రైతులు పత్తిపంట సాగు చేశారు. ఎకరాకు సగటున ఎనిమిది క్వింటాళ్ల మేర దిగుబడి వస్తుందని అంచనా వేస్తుండగా, మొత్తంగా 13,33,811.2 క్వింటాళ్ల పత్తి రైతుల చేతికి వస్తుందని భావిస్తున్నారు. వ్యవసాయ రంగంలో పంట సాగు విస్తీర్ణం కోసం రైతులు అధిక ఖర్చులు భరించాల్సి వస్తోంది. భూమి దున్నింది మొదలు పత్తి పంట చేతికి వచ్చే దాకా ఎకరాకు సగటున 40వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. ఎకరాకు కనీసం ఐదు క్వింటాళ్ల దిగుబడి వచ్చినా అన్ని ఖర్చులు పోను 20వేల రూపాయల చొప్పున మిగిలుతుందని చెబుతున్నారు. అయితే ఈయేడు అతివృష్టితోపాటు యూరియా సకాలంలో అందక దిగుబడిపై ప్రభావం చూపుతుందనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఎడతెరపిలేకుండా భారీవర్షాలు కురి యడంతో మొలక దశలోనే పత్తి పంటకు తీరని నష్టం వాటిల్లినట్లు చెబు తున్నారు. పంటకు సకాలంలో యూరియా సకాలంలో చల్లకపోవడం తో చెట్టు పెరుగుదలపై ప్రభావం చూపిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ సంవత్సరం ఎకరాకు గరిష్టంగా నాలుగు క్వింటాళ్లు కూడా దిగుబడి వచ్చే పరిస్థితిలేదని, సాగు ఖర్చులుకూడా గిట్టుబాటు కావని చెబుతున్నారు. ఆరుగాలం కాయ కష్టం చేసి, పండించిన పంటలకు కనీస మద్దతు ధర రావడం లేదని కొంతకాలంగా రైతులు వాపోతున్నారు. ఈ సంవత్స రం కూడా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా పత్తిపంట మద్దతు ధర లు కూడా కంటి తుడుపు చర్యగానే ఉన్నాయనే అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి. ఈయేడు పత్తికి క్వింటాలుకు 8,110 రూపాయల మద్దతు ధర ప్రకటించారు. గత ఏడాది క్వింటాలు పత్తి మద్దతు ధర 7,521 రూపాయలు ఉండగా, ఈ సంవత్సరం అంతకంటే 589 రూపాయలు ఎక్కువగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకు సీసీఐలో విక్రయాలు జరిపితే కష్టమే మిగులుతుందని, ప్రైవేటు ఆశ్రయించడమే మేలన్న ఆలోచనలో రైతులు ఉన్నట్లు తెలుస్తోంది. ప్రైవేటు మార్కెట్లో ధర ఎక్కువ లభించే అవకాశాలు ఉండటంతో అటువైపే రైతులు మొగ్గు చూపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. సాగు ఖర్చులు పెరగడం, దిగుబడి తగ్గే అవకాశాలు ఉండటంతో గిట్టుబాటు ధర కోసం రైతులు వేచి ఉండే అవకాశాలు ఉన్నాయి.

## స్థానిక ఎన్నికలకు ముందే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**బీసీ రిజర్వేషన్ కు కట్టు బడి ఉన్నాం**

**మాజీ కేంద్రమంత్రి డాక్టర్ సముద్రాల వేణుగోపాలచారి**



ఖానాపూర్ అక్టోబర్ 13( ప్రజా జ్యోతి): తెలంగాణ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను రాబోయే స్థానిక ఎన్నికలకు ముందే ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాల చారి కార్యకర్తలకు పిలుపునిచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం బీసీ రిజర్వేషన్ పై కట్టుబడి ఉందని త్వరలోనే అది తేలుతుందని అన్నారు సోమవారం ఖానాపూర్ పట్టణంలోని జెకె ఫంక్షన్లో జరిగిన సంస్థ గత పునర్జీవన ఉద్యమం (సంఘటన్ సీసన్ అభియాన్ ) జిల్లా అధ్యక్ష పదవి పరిశీలన కార్యక్రమంలో కేంద్ర రాష్ట్రస్థాయి పరిశీలకుల కార్యకర్తల సమావేశంలో పాల్గొని ప్రసంగించారు గత ప్రభుత్వం లక్షల కోట్లతో అప్పులు మిగిల్చిన ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న విషయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు రైతు రుణమాఫీ రైతు బంధు కొత్త రేషన్ కార్డ్ సబ్సిడీ గ్యాస్ సన్న బియ్యం సన్నవడ్ల పై 500 సబ్సిడీ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వ విధానాలను ప్రజలకు చేరువ చేస్తే రానున్న రోజుల్లో ఎంపీటీసీలుగా జెడ్పిటీసిలుగా సర్పంచులుగా గెలిచే అవకాశాలు మెండుగా ఉన్నాయని గుర్తు చేశారు 42 శాతం బీసీ రిజర్వేషన్లపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చకచకా బిల్లు పాస్ చేసి పంపిన గవర్నర్ వద్ద మూడు నెలల పాటు పెండింగ్లో ఉండడం దురదృష్టకరమన్నారు పూర్తిస్థాయి న్యాయ సలహాలతో రానున్న రోజుల్లో 42% బీసీ రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్తామని దిమాను వేణుగోపాల చారి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బొజ్జపటేల్ మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్ జిల్లా అధ్యక్షుడు కుచాడ శ్రీహరి రావు కేంద్ర రాష్ట్ర పరిశీకుల కులు అజయ్ సింగ్ జీతేందర్ చంద్రశేఖర్ రెడ్డి ధన్వంతరి రాంభూపాల్ వెంబడి రాజేశ్వర్ కృష్ణవేణి తో పాటు స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ భూషణ్ ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం ఖానాపూర్ కడెంపెంబి దస్తురాబాద్ మండల పార్టీల అధ్యక్ష కార్యదర్శులు దొనికెని దయానంద్ పట్టణ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్లు రాజురా సత్యం అంకం రాజేందర్ దుర్గా భవాని తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి అర్జీలు సత్వరమే పరి ష్కరించాలి

రాజేశ్వర్, ట్రైనీ కలెక్టర్ సలోని స్వీకరించారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి లో భాగంగా కలెక్టరే ట్ సమావేశ మందిరంలో ఆ యా ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారుల నుండి జిల్లా కలెక్టర్ రాజర్షి షా అర్జీలను స్వీ కరించి సంబంధిత శాఖల అధి కారులకు ఇస్తూ తక్షణమే పరి ష్కరించాలని, దరఖాస్తుదారు ని అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిర్దిష్ట వ్యవధిలో , త్వరితగతి న పరిష్కరించాలని ఆదేశిం చారు. ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన 121 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని,ముఖ్యంగా డి డ బ్లుఓ, సోషల్ వెల్ఫేర్, డిఎం అండ్ ఎచ్ ఓ, హౌసింగ్, రెవె న్యూ, వ్యవసాయం, తదితర శాఖలకు సంబంధించిన దర ఖాస్తులు వచ్చాయని తెలిపా రు. అనంతరం పెండింగ్ దర ఖాస్తుల పై ఆరా తీసి తక్షణ మే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ డిప్యూ టి కలెక్టర్ వంశీ కృష్ణారెడ్డి, ఆర్ డిఓ స్రవంతి,రెవెన్యూవిభాగం, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ డైరెక్టర్ గాండ్ల లింగన్న రాజీనామా

సోన్, అక్టోబర్ 13(ప్రజా జ్యోతి ): సోన్ మండల కేంద్రానికి చెందిన ఆత్మ కమిటీ డైరెక్టర్ గాండ్ల లింగన్న తన పదవికి రాజీనామా చేశారు. ఆత్మ కమిటీ చైర్మన్ కొండ్రు రాంరెడ్డి కి తన రాజీనామ పత్రాన్ని సోమవారం రోజున అందజేశారు. తనను నమ్మి ఆత్మ కమిటీ డైరెక్టర్ పదవికి ఎంపిక చేసిన డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు, కొండ్రు రాంరెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీలో జరుగుతున్న పరిణామాల పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సౌండ్ లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలంటే మార్పు చేయాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు.

## ముగిసిన దేవరకోట ఆలయ పాలకవర్గ పదవి కాలం



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 13 ,( ప్రజాజ్యోతి ): నిర్మల్ జిల్లా కేంద్రంలోని పురాతన ఆలయమైన దేవరకోట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ పాలకవర్గ పదవీకాలం గత నెల 9న ముగిసింది. గత ఏడాది అక్టోబర్ 8న ఏడుగురు ధర్మకర్తలు ఒక ఎక్స్ అఫీషియో సభ్యులతో కూడిన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. అయితే దేవాదాయ శాఖ అధికారుల పదవి కాలాన్ని పొడిగిస్తూ ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేదని, ఇంచార్జ్ ఈవో భూమయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలను సందర్శించిన డిఈఓ

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 13 ,( ప్రజాజ్యోతి ): నిర్మల్ జిల్లాలోని న్యూ పోచంపాడ్ ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజన్న సందర్శించారు. విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల ఎఫ్ ఆర్ ఎస్ హాజరు వివరాలు పరిశీలించారు. మరియు విద్యార్థులలో తొలిమెట్టు సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులచే నల్లబల్లపై రాయించారు. విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు



# ఆటలతో ఉజ్వల భవిష్యత్తు

**డిఈవో దర్శనం భోజన్న**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 13 ,( ప్రజాజ్యోతి ):** ఆటల్లో రాణిస్తే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని జిల్లా విద్యాశాఖ అధికారి దర్శనం భోజనా అన్నారు .స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం లక్ష్మణ్ చందా మండలం వడ్యాల ఉన్నత పాఠశాలలో 14 సంవత్సరాలలోపు కబడ్డీ క్రీడాకారుల ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిఈవో మాట్లాడుతూ ఆటల ద్వారా శారీరక మానసిక చురుకుదనం పెరుగుతుందన్నారు .జిల్లా ,రాష్ట్ర స్థాయిలో రాణించే క్రీడాకారులకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని సూచించారు .రాష్ట్ర జాతీయస్థాయిలో రాణిస్తే పలు ఉద్యోగ ఎంపికలో ప్రత్యేక కోటా ఉంటుందని పేర్కొన్నారు. ఎందరో మంది క్రీడాకారులు తమ సర్టిఫికెట్ల ద్వారా ఆయా రంగాల్లో ఉద్యోగాలు సంపాదించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ జి ఎఫ్ రవీందర్ గౌడ్ ,వివిధ పాఠశాలల పిడీ లు క్రీడాకారులు పాల్లోన్నారు .





# విద్యాప్రమాణాల ఆకళింపుకు విదేశీ పర్యటన

**అంకితభావంకల పంతుళ్ల కు అవకాశం**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 13 ,( ప్రజాజ్యోతి ):** అంతర్జాతీయ విద్యాప్రమాణాలను ఆకళింపు చేసుకోవడానికి ఉపాధ్యాయులను విదేశీపర్యటనకు పంపడానికి డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కసరత్తు చేస్తుంది. డి ఎస్ సి డైరక్ట ర్ నవీన్ నికోలస్ విదేశీపర్యటనకు ఉపాధ్యాయుల ఎంపికకు గాను ఆదివారం లేఖ నం 104/ సిఅండ్ టి /ఎస్ సి ఆర్ టి / టి జి / 2025 విడుదల చేశారు. అంతర్జాతీయ విద్యాప్రమాణాలు నాణ్యమైన విద్య కోసం అమలు చేస్తున్న విధి విధానాలను ప్రత్యక్షంగా అధ్యయనం చేయడానికి ప్రభుత్వ ఉపాధ్యాయులను పంపాలని పేర్కొన్నారు.జపాన్ ,వియత్నాం, సింగపూర్ ,కొరియా దేశాలకు అధ్యయనానికి అర్హులైన జిల్లాపరిషత్తు, ప్రభుత్వ ,టిజి ఎం ఎస్ ,టిజి ఆర్ ఐ ఎస్ పాఠశాలల ఉపాధ్యాయులను ఎంపిక చేయాలి. వయసు 55 సంవత్సరాలలోపు కల సెకండరీ గ్రేడ్,స్కూల్ అసిస్టెంట్, హెచ్ ఎం ల లో ఒకరి చొప్పున జిల్లాకు 3 ఉపాధ్యాయులను పంపాలని నిర్ణయించినట్లు లేఖలో వివరించారు.ఒక్కో బ్యాచ్ లో తెలంగాణ రాష్ట్రం నుండి 40 మందిని 4 బ్యాచ్ లు పంపిస్తామన్నారు.ఎంపికైన టీచర్లు అక్కడ అమలవుతున్న విద్యా విధానాన్ని మన రాష్ట్రంలో అమలు చేస్తే కలిగే సత్ఫలితాలను పరిశీలించాలని సూచించారు . ఆయా జిల్లా విద్యాశాఖ అధికారులు





అర్హులను గుర్తించి జాబితాను సంబంధిత కలెక్టరు లకు అందజేయాలని తుది జాబితాను వారు నిర్ణయిస్తారని తెలిపారు .

**అర్హులైన ఉత్సహవంతులకు అవకాశం**

టి పి ఆర్ టియు నాయకులు గంగాధర్ ఎస్ ఎ తెలుగు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత గోవిందుల నరసిహ చార్యులు. ఎస్ ఎ ఫిజికల్ సైన్స్. అంతర్జాతీయ విద్యాప్రమాణాలను అధ్యయనం చేసి మన రాష్ట్రంలో అమలు చేసే విదేశీ పర్యటన మంచి అవకాశం. నాణ్యమైన అంశాలు మన పాఠశాలకు అనుసంధానం చేస్తే ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతం అవుతాయి.

# రాసిస్తే చదివే వ్యక్తి చర్చ చేసేందుకు సిద్ధమా

**బోథ్ , అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి) :** నియోజకవర్గనికి ప్రతినిత్యం వహించే ఎమ్మెల్యే ప్రతిపాదన లేనిది ఒక్క రూపాయి కూడా రాదు అని తెలియని పరిస్థితి మార్కెట్ కమిటీ చైర్మన్ ది రాసిస్తే చదివే వ్యక్తి చర్చ చేసేందుకు సిద్ధమ అని బోథ్ ను మోడల్ మండలం గా తీర్చిదిద్దడం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తోనే సాధ్యం అని మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ సవాలు విసిరారు . స్థానిక సంస్థల ఎన్నికలు కూడా సరిగా నిర్వహించరని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే ను అనే స్థాయి కాదని ఇప్పటికిప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని దాని భయంతోనే కాంగ్రెస్ నాయకుడు డ్రామాలు ఆడుతున్నారాని పేర్కొన్నారు .బోథ్ అభివృద్ధిని అడ్డుకుంటున్న నాయకులు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని అభివృద్ధిని అడ్డుకుంటున్న వారినీ పక్కనే పెట్టుకొని దిక్కులు చూస్తున్నారని అన్నారు. అలాగే నియోజకవర్గంలో జరిగే ప్రతి అభివృద్ధి వెనక ఎమ్మెల్యే ప్రతిపాదన ఉంటుందని తెలియని నాయకుడు చైర్మన్ అని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వానికి నియోజకవర్గ ప్రతినిధిగా



ఎమ్మెల్యే ప్రతిపాదన వెళు తుందని ఒక మండల నామినేటెడ్ పోస్ట్ ప్రభుత్వాన్ని ఆ శాఖను వదిలి ఇతర నిధులు అడిగే పరిస్థితి ఉండదని అన్నారు. బోథ్ అభివృద్ధి జరిగే వరకు నిధులు వచ్చే వరకు వెంటాడుతూనే ఉంటామని గత పది సంవత్సరాలు కేవలం రాజకీయ లబ్ధి పొంది మళ్లీ రాజకీయ అధికారి లబ్ధి కొరకు తిరిగే వ్యక్తిని కాంగ్రెస్ చేర్చుకుంది అంటే అక్కడే ప్రజలకు స్పష్టత ఉందని రాజకీయం కోసం ఎవరు పాటు పడుతున్నారనేది అభివృద్ధి కొరకు ఎవరు పాటుపడుతున్నారు అనేది ప్రజలకు తెలిసిపోయిందని పేర్కొన్నారు.



# కామైపేట్ గ్రామంలో గిరిజన కుటుంబాలకు ఇళ్ల కల నెరవేర్చిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**ఖానాపూర్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి ):** పీవీటీజీ పథకం కింద పక్కా గిరిజన కుటుంబాలఅభివృద్ధి కోసం ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా, ఉట్నూర్ మండలం కామైపేట్ గ్రామానికి చెందిన 140 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలుఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అందజేశారుఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించగా గ్రామ ప్రజలు, లబ్ధిదారులు ఆనందంతో మేళ తాళాలతో ఎమ్మెల్యేను ఎదుర్కొన్నారు ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి ఆశ్రయం మాత్రమే కాదని అది భవిష్యత్తుకు భరోసా, పిల్లల కలలకు పునాదిఅన్నారు ఈ కార్యక్రమం పీవీటీజీ కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడే దిశగా ప్రభుత్వం మరోఅడుగు వేయడం సంతోషంగా వుందిని గ్రామ గిరిజన కుటుంబాలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

## సత్తనపల్లి సబ్ స్టేషన్ లో విద్యుత్ అధునీకరణ



**ఖానాపూర్ రూరల్ అక్టోబర్13 (ప్రజా జ్యోతి):** ఖానాపూర్ మండలంలోని సత్తెనపల్లి విద్యుత్ సబ్స్టేషన్లో అధిక లోడు తగ్గించి రాబోవు రోజుల్లో రైతులకు విద్యుత్తును అందించే చర్యలో భాగంగా సోమవారం ఎస్సీ ఆపరేషన్ సాలియనాయక్ ఆధ్వర్యంలో ఆధునికరించామని ఖానాపూర్ ఏఈ రాంసింగ్ తెలిపారు నాణ్యమైన విద్యుత్తు అందించడానికి సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా 3,15 ఎం వి ఏ నుంచి5,00 ఎం వి ఏ 70 లక్షల రూపాయలతో అధునికరించామన్నారు ఈ కార్యక్రమంలో డి ఈ ఆపరేషన్ నాగరాజు ఎం ఆర్ టి డి శ్రీ హరిచంద్ర తో పాటు ఖానాపూర్ సత్తనపల్లి విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలోని ప్రతి విద్యార్థికి అప్పర్ ఐడి తప్పనిసరి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి):** ఆదిలాబాద్ జిల్లాలోని ప్రతి విద్యార్థికి అపార్ ఐడి తప్పని సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. అదిలా బాద్ రూరల్, అర్బన్, మావల లో క్యాంప్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సోమవారం ఆది లాబాద్ అర్బన్, ఆదిలాబాద్ రూరల్, మావల మండలాలకు సంబంధించిన ప్రధానోపాధ్యా యులు, మండల విద్యాధికారు లు, ఆర్డీఓ, జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్, జిల్లా పంచాయతీ అధికారి జిల్లా ఈ మేనేజర్ లతో గూగుల్ మీట్ ద్వారా పలు అంశాల పై జిల్లా కలెక్టర్ చర్చించి ఆదేశాలుజారీ చేశారు. ఈనెల 15వ తారీకు నుంచి ఈ మూడు మండలాల లో ఒకేసారి ఆధార్ అప్డేషన్ , బర్త్ సర్టిఫికెట్స్, రెసిడెంట్ సర్టి ఫికెట్స్ క్యాంప్స్ నిర్వహించ బ డతాయని దీనికి సంబంధించి అధికారులు అన్నీ కూడా సిద్ధం చేసుకుని ఈ మూడు మండ లాలలో విద్యార్థులకు అపార్ ఐడి జనరేట్ చేయడానికి అన్ని ఏర్పాటు చేయాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాల య సెక్టోరల్ అధికారి రఘు, ర మణ మూడు మండలాల ఎం ఈఓలు,ఇతర అధికారులు పా ల్గొన్నారు.





## ఉంబ్రి లో వైభవంగా బతుకమ్మ నిమజ్జనం...

**అదిలాబాద్ టాన్ అక్టోబర్13(ప్రజాజ్యోతి):** జైనథ్ మండలం ఉంబ్రి గ్రామంలో సోమవారం సాయంత్రం మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మ నిమజ్జనం చేశారు. మహిళలు చిన్నారులు పూలను సేకరించి బతుకమ్మను అందంగా తీర్చిదిద్దారు. డప్పులు, మేళ తాళాల మధ్య బతుకమ్మలను చేతబట్టి లయబద్ధంగా బతుకమ్మ పాటలు కోలాటాలు చప్పట్లతో ఆనందోత్సవాల మధ్య ముందుకు సాగారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ బతుకమ్మ పాటలతో మహిళలు కొలలు వేశారు. స్థానిక వాగు లో నిమజ్జనం చేశారు. అనంతరం వారి వెంట తెచ్చుకున్న సద్ది మూటలను ఒకరికి ఒకరు పంచుకుంటూ ఆనందంగా ప్రసాదాలు స్వీకరించారు.

## జిల్లా ఆర్టిస్ట్ నూతన పూర్తిస్థాయి కమిటీ వెల్లడి

**జిల్లా అధ్యక్షుడు గుగ్గిల రాజేందర్ గౌడ్**

**ఖానాపూర్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి ):** నిర్మల్ జిల్లా ఆర్టిస్ట్ అధ్యక్షుడిగా ఖానాపూర్‌కు చెందిన గుగ్గిళ్ల రాజేందర్ గౌడ్ ఇటీవల ఎన్నికైన సందర్భంగా పూర్తిస్థాయి కమిటీని వెల్లడించారు బైంసాలో సోమవారం జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఖానాపూర్, నిర్మల్, బైంసా మండలాలకు చెందిన కమిటీ సభ్యులుగా గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు, సూరి ఆర్ట్స్ బైంసా, ఉపాధ్యక్షులు రాజేష్ నిర్మల్, లక్ష్మణ్ కుబీర్, అమర్ ఆర్ట్స్ ఖానాపూర్, ప్రధాన కార్యదర్శి రమణ ఆర్ట్స్, కోశాధికారి లక్ష్మణ్ లోస్ర, కార్యదర్శిలు సురి ఆర్ట్స్ ఖానాపూర్, సాయి ఆర్ట్స్ నిర్మల్, సాయి గణేష్ బైంసా, సహ కార్యదర్శి పద్మ ఆర్ట్స్ ఆర్కే రేడియం, సంయుక్త కార్యదర్శి కృష్ణ వర్మ ఆర్ట్స్, ప్రచార కార్యదర్శులు సుధాకర్ గౌడ్ సుధా ఆర్ట్స్ ఖానాపూర్, రేంజర్ల రాజేష్ నిర్మల్,సాయిరాజ్ ఆర్ట్స్ ఖానాపూర్, ముఖ్య సలహాదారులు శంకర్ ఆర్ట్స్ బైంసా,గణేష్ ఆర్ట్స్ బైంసా,సట్ల రాజేందర్ ఆర్ట్స్ ఖానాపూర్, సంతోష్ నర్సాపూర్, కార్యవర్గ సభ్యులు శంకర్ నిర్మల్,రజాక్ నిర్మల్, దేవి ఆర్ట్స్ ఖానాపూర్, నరేంద్ర బైంసా,వినయ్ బైంసా, లక్ష్మణ్ నిర్మల్,సూర్య నిర్మల్, ఇట్టి కమిటీ బైంసా మండల కేంద్రంలోని డి.బి. బంకెట్ హల్ లో ఏకగ్రీవంగా జరిగింది అన్నారు కళారంగంలో సేవలందిస్తున్న ప్రతిఒక్కరికి సముచిత ప్రాధాన్యత ఇచ్చేలా కమిటీ రూపొందించామని అధ్యక్షులు రాజేందర్ స్పష్టం చేశారు.



# బోథ్ అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధం



**బోథ్, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):** స్థానిక సంస్థల ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది బోథ్ ప్రజలను మభ్యపెట్టి, లేనిది ఉన్నట్టుగా కట్టు కథలు చెప్పి ప్రజలను మభ్యపెట్టే పనిలో బోథ్ నియోజకవర్గ శాసనసభ్యులు, బీఆర్ఎస్ నేతలు ఉన్నారని, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో బోథ్ అభివృద్ధిని తిరోగమనంలోకి తీసుకుపోయిన బీఆర్ఎస్ నేతలు దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా బోథ్ అభివృద్ధిపై హామీలు ఇవ్వడం హాస్యాస్పదమని ఆనాడు అధికారం చేతిలో ఉన్న రెవెన్యూ డివిజన్ ఇవ్వకుండా, డిగ్రీ కాలేజ్ ను తరలించి, గ్రంథాల ఏర్పాటును మరిచి, మండల తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన నిధులను మంజూరు కాకుండా అడ్డుకున్నది ఎవరో బిఆర్ఎస్ నేతలు చెప్పాలని డిమాండ్ చేశారు. బోథ్ ఎక్స్ రోడ్ నుండి బోథ్ పట్టణమునకు వరకు రోడ్డు అభివృద్ధి, కుచులాపూర్ వెంకటేశ్వర ఆలయం నుండి బోథ్ పట్టణంలో సెంట్రల్ లైటింగ్, బోథ్ సుందరీకరణ కోసం గత జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారని, దాని ఆధారంగా ఇప్పుడు బోథ్ శాసనసభ్యులు నేనే తెచ్చాను అన్నట్టుగా ప్రచారం చేసుకుంటున్నారని, 18 కోట్ల నిధులు కాదు కానీ బోథ్ పట్టణానికి కనీసం తన కోటాలో 18 ఇండ్లు కూడా ఇవ్వలేదని ప్రజలు గమనించాలని పిలుపునిచ్చారు. బోథ్ అంబేద్కర్ సెంటర్ నుండి పోచమ్మ గల్లీ బ్రిడ్జి వరకు, న్యూ కాలని నుండి మైసమ్మ గల్లి మర్లపల్లి రోడ్ వరకు, పట్టణ ప్రధాన వీధులలో మరమ్మత్తులు, సాయి నగర్ కి ప్రత్యేక నిధులు ఇవ్వాలని జిల్లా ఇన్చార్జ్ మంత్రి గారిని కోరడం జరిగిందని, దానికి సంబంధించి ప్రతిపాదనలో జిల్లా ఇన్చార్జ మంత్రి గారికి అందించడం జరిగింది అని తెలిపారు. సమీప భవిష్యత్తులో బోథ్ పెండింగ్లో ఉన్న సమస్యలతో పాటు, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు సొంత పక్కా భవనాలు నిర్మిస్తామని, రాబోవు ఐదు సంవత్సరాలలో రైతులందరికీ పోలంబాటలో భాగంగా అన్ని పానాధులను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీలు ప్రజా పాలనకు మద్దతు తెలిపి బోథ్ అభివృద్ధికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపిటిసి, పిఎసిఎస్ డైరెక్టర్ చట్ల ఉమేష్, షేక్ రజియా బేగం నాజర్ అహ్మద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అబ్రర్, ఆత్మా డైరెక్టర్ రహీముద్దీన్, సీనియర్ నాయకులు మెరుగు భోజన్న, వోటర్ కార్ రాజశేఖర్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుద్దుల అరుణ్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు షేక్ షాకీర్, అబ్దుల్ హసీబ్,కౌసర్, కురుమే గంగారాం, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీ పదవుల్ని నామినేటెడ్ పోస్టులను స్థానిక ఎన్నికలకు ముందే ప్రకటించాలి

**పరిశీలకులను కోరిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్**



**ఖానాపూర్ అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి ) :** రాష్ట్ర జిల్లా స్థాయి నామినేటెడ్ పోస్టులతో పాటు పార్టీ జిల్లా మండల గ్రామ కమిటీలను సంస్థ గత ఎస్సీ ఎస్టీ మైనార్టీ మహిళ రైతు బిసి యువజన కమిటీలు ఎన్నికలకు ముందే ప్రకటించాలని కేంద్ర రాష్ట్ర జిల్లా పరిశీలకులను ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కోరారు ఖానాపూర్ పట్టణంలో సోమవారం స్థానిక జెకె ఫంక్షన్లో జరిగిన జిల్లా పార్టీ అధ్యక్షులు సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొంతకాలంగా స్థానిక పార్టీ పదవులైన మండల గ్రామ కమిటీల పేర్లను పరిశీలనకు పంపామని ఇప్పటికీ కూడా ప్రకటించలేదని ప్రస్తుతం జిల్లా పదవులతో పాటే అన్ని పదవుల్ని ప్రకటించాలని అన్నారు ఎంతోమంది ఆశావాహులు ఎదురుచూస్తున్న ఈ తరుణంలో ప్రకటించి నట్లయితే రానున్న స్థానిక ప్రజా ఎంపిటిసి జడ్పిటిసి ఎన్నికల్లో ఉత్సాహంగా పనిచేసే వాటికి పెద్ద ఎత్తున కొత్త కార్యవర్గాలు కృషి చేస్తాయని ఈ సందర్భంగా సూచించారు ప్రజల్లో మన ప్రభుత్వ పథకాన్ని చేరవేయలేకపోతున్నామని కార్యకర్తలతో అన్నారు ప్రజల్లో ఉంటూ ప్రజల్లో మమేకమై సంక్షేమ పథకాన్ని బాహాటంగా చెప్పే ధైర్య సాహసాలు ఉన్న వ్యక్తులతో పాటు సభలు సమావేశాలు ఏర్పాటు చేసే దిశలో స్వతగా పనిచేసే సత్తాగల వ్యక్తున్ని కమిటీల రూపంలో నియమించాలనిఅన్నారు ప్రతిపక్ష బిజెపి టిఆర్ఎస్ నాయకులు స్థానికంగా తులం బంగారం మహాలక్ష్మి పథకం పింఛన్లపెంపు వాటిపై నిలదీస్తే గత 10 యేండ్ల ప్రభుత్వంలో ఏం చేశారని ఎదురు ప్రశ్నించాల్సిన నాయకులు కార్యకర్తలు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు ఇంకా మూడేళ్ల పాటు ప్రభుత్వం ఉంటుందని అన్ని పథకాలు ప్రజల ముంగిటికే చేరవేస్తామన్న నమ్మకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లినప్పుడే ఎలాంటి పదవులగెలుపుకైనా ముందుకెళ్తామని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఖానాపూర్ బ్లాక్ నాలుగు మండలాలకు చెందిన కార్యకర్తలతో పాటు కేంద్ర రాష్ట్ర జిల్లా పరిశీలకులు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# దారి దోపిడీ తెగువకు సత్కారం

- దారిదోపిడి జరిగిన వెంటనే తేరుకొని, దారిదోపిడీ దొంగలను వెంబడించి పోలీసులకు ఆధారాలను సంపాదించి ఇచ్చిన బాధితుడు
- శాలువాతో సత్కరించి అభి నందించిన ఆదిలాబాద్ డిఎస్పి ఎల్.జీవన్ రెడ్డి
- దారి దోపిడీ దొంగలను రెండు రోజుల్లో పట్టుకుని జిల్లా జైలుకు తరలించిన మావల పోలీస్ సిబ్బంది
- ముగ్గురు దారి దోపిడీ దొంగల అరెస్ట్, రిమాండ్



ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి ): గత 7నసాయంత్ర సమయం లో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన బాధితుడు వికాస్ మో జే స్థానిక వ్యాపారి వద్ద గుమ స్తాగా పని చేస్తూ ఇచ్చోడ పట్ట ణానికి వెళ్లి అక్కడ డబ్బులను తీసుకొని ఆదిలాబాద్ కి తిరిగి వస్తుండగా ముగ్గురు నింది తు లు ఆదిలాబాద్ శివారులో గల దేవాపూర్ చెక్ పోస్ట్ దాటిన వెంటనే అతనిని పట్టుకొని దా డి చేసి అతని వద్ద ఉన్న దాదా పు 4,15,000 రూపాయలను తీసుకొని పారిపోయే క్రమంలో, బాధితుడు వెంటనే గ్రహించి వారిని ఎలాగైనా పట్టుకోవాల ని ఉద్దేశంతో పారిపోతున్న నిం దితులను ప్రాణాలకు తెగించి అత్యంత వేగంతో వాహనాన్ని నడిపి వారి వాహనం, ముఖ చిత్రాలు కనబడేలా వీడియో ను చిత్రీకరించారు. నిందితులు ముగ్గురు జాదవ్ అంకుష్, ముండే సచ్చిదానంద్, కేంద్ర శంకర్ (ప్రధాన నిందితుడు) ముగ్గురులో ఇద్దరిని గత 9న, ప్రధాన నిందితుడి ని 11న అరె స్ట చేసి రిమాండ్ కు తరలించి నట్లు ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. నిందితు లు పారిపోయే క్రమంలో బాధి తున్ని తన్నే ప్రయత్నం చేసి ప్ర మాదానికి గురి చేసే ప్రయత్నం చేశారని, బాధితుడు ఎలాగైనా వారిని పట్టు కోవాలనే ఆలోచ నతో వారిని వెంబడించగా జా తీయ రహదారి నుండి కిందికి బట్టి సావర్గం గ్రామం సైడు వె ళ్తూ వాహనాన్ని విడిచిపెట్టి కం చెను దూకి పంట పొలాలలోకి వెళ్లి పారిపోయారు. ఈ ఘటన పై డయల్ 100 ద్వారా వెంట నే సంఘటన స్థలానికి చేరుకొ ని ఆదిలాబాద్ డిఎస్పి, మావ ల సీఐ కేసును దర్యాప్తు ప్రారం భించి, జిల్లా ఎస్పీ ప్రత్యేక బృం దాలను ఏర్పాటు చేసి 24 గం టల్లో పూర్తి చేసి నిందితులను పట్టుకోవడం జరిగిందని, వారి ని పట్టుకొని వారి వద్ద నుండి రూ 4,5000 నగదు మూడు సెల్ ఫోన్ లను స్వాధీనం చేసు కొని మావల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగిం దని తెలిపారు. బాధితుడు త న ప్రాణాలకు తెగించి నిందితు ల ముఖచిత్రాలు కనబడేలా ఉ న్నటువంటి ఆధారాలను సేకరించి పోలీసులకు అందజేశా రు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినం దించారు. సోమవారం బాధి తున్ని ఆదిలాబాద్ డిఎస్పి ఎ ల్. జీవన్ రెడ్డి తన కార్యాల యానికి ఆహ్వానించి మావల సీఐ కర్ర స్వామితో కలిసి బాధి తులైన వికాస్ మోజే ను శాలు వాతో సత్కరించి తనవీరోచిత, సాహసోపేతంగా తెగించి వెంబడించి దొంగలు భయపెట్టిన భ య పడకుండా ఆధారాలను సే కరించినందుకు అభినందించా రు. నిందితులపై మావల పోలీ స్ స్టేషన్ లో కేసు నమోదుచేసి నట్లు డిఎస్పి ఎల్.జీవన్ రెడ్డి తెలిపారు.

## తెలంగాణ డి.జి.పి శివధర్ రెడ్డి పోలీసులకు సూచన



నిర్మల్, అక్టోబర్ 13(ప్రజాజ్యోతి) : నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆధ్వర్యంలో వి హెచ్ ఎఫ్ సెట్ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర పోలీసు ప్రధానాధికారి డి.జి.పి శివధర్ రెడ్డి సూచనలు మరియు దిశానిర్దేశాలను జిల్లాలో ఉన్న పోలీసు అధికారుల నుండి హోం గార్డుల వరకు కూలం కూశంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ. మన లక్ష్యం కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాదు ప్రజల్లో నమ్మకం కలిగించడం, వారిని రక్షించబడినవారిగా, గౌరవించ బడినవారిగా, వినబడి నవారిగా అనిపించుకోవడం. ప్రజల విశ్వాసమే నిజమైన పోలీసింగ్ కొలమానం అని తెలియ జేశారు.సమర్థమైన పోలీస్ వ్యవస్థకు పునాది ప్రాథమిక పోలీసింగ్ కింది స్థాయిలో మనం ప్రజలతో అనుసంధానం, వేగవంతమైన స్పందన, మరియు స్థానిక సమాచార సేకరణ. ఈ ప్రాథమిక అంశాలు ఎప్పటికీ ప్రాముఖ్యత కోల్పోవు.అదేవిధంగా, తెలంగాణ పోలీస్ దేశంలో సాంకేతిక వినియోగంలో అగ్రగామి సంస్థగా నిలుస్తోంది.డేటా ఆధారిత పోలీసింగ్, అంచనా విశ్లేషణలు సైబర్ సామర్థ్యాల పెంపు, మరియు ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సిస్టమ్స్ ద్వారా ఈ ఆధిపత్యాన్ని మరింత బలోపేతం చేయాలి అని తెలియ జేశారు.ఆధునిక పోలీసింగ్ విజయవంతం కావడానికి ప్రజలతో భాగస్వామ్యం అత్యంత కీలకం.ప్రజలు, కాలనీ సంఘాలు, మహిళా సంఘాలు, విద్యార్థులు, మరియు మీడియాతో మరింత సమన్వయం కలిగి ఉండాలి. పేదలు, బలహీన వర్గాల వారు తమ సమస్యలతో దూర ప్రాంతాల నుండి, ఖర్చు పెట్టి పోలీస్ సహాయం కోసం వస్తారు. వారి బాధలను సహనంతో వినడం, తక్షణంగా, న్యాయంగా పరిష్కరించడం మన బాధ్యత. అవినీతికి పాల్పడటం వల్ల పోలీస్ శాఖ ప్రతిష్ట దెబ్బతింటుంది, ప్రజల విశ్వాసం కోల్పోతుంది.అవినీతి చర్యలు చేసిన వారిపై కఠినమైన క్రమశిక్షణాత్మక చర్యలు తీసుకోబడతాయి.కొంతమంది తప్పిదం వల్ల మొత్తం పోలీసు వ్యవస్థను చెడగొట్టకూడదు.ఎల్లప్పుడూ నిజాయితీ, పారదర్శకత, మరియు వృత్తిపరమైన నైతిక విలువలు పాటించాలి అని స్పష్టం చేశారు.యూనిఫార్మ్ ధరించిన వ్యక్తి అవినీతికి పాల్పడటం పోలీసుల పట్ల తీవ్రమైన వ్యతిరేకతను సృష్టిస్తుంది..మీరు యూనిఫార్మ్‌ను గర్వంతో, వినమ్రతతో ధరించండి.వృత్తిపరమైన నిబద్ధతతో ఉండండి.మీరు నమోదు చేసే ప్రతి ఎఫ్ ఐ ఆర్ మీరు స్పందించే ప్రతి అత్యవసర కాల్, దర్యాప్తు చేసే ప్రతి కేసు ఇవన్నీ కూడా ప్రజల పట్ల మన నిబద్ధతను పటిష్టం చేస్తాయి. ప్రజల నమ్మకం మన గొప్ప బలం. మనమందరం కలిసి తెలంగాణను ఒక ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుదాం . న్యాయం, దృఢత, స్నేహం, మరియు వృత్తిపరమైన నిబద్ధతఅనే నాలుగు మూల సూత్రాలతో నడిచే పోలీసింగ్‌కు ప్రతీకగా నిలిపుదాం అని డి.జి.పి గారు ప్రతీ ఒక్క పోలీసుకి నిర్దేశం చేశారు. ఈ వి హెచ్ ఎఫ్ సెట్ కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ,మరియు అన్ని పోలీస్ స్టేషన్ల సిఐ లు,ఎస్ఐ ల దగ్గర నుండి హోం గార్డుల వరకు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను సన్మానించిన జిల్లా అధికారులు

ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి): నీతి ఆయోగ్ "యూజ్ కేస్ చాలెంజ్"లో భాగంగా జిల్లా కలెక్టర్ రాజర్షిషా అవార్డు వ చ్చినందున ఆదిలాబాద్ కు బహుళ జాతీయ పురస్కారాలు Use Case Challenge - NITI for States కార్యక్ర మం కింద ఆదిలాబాద్ జిల్లా విద్య, సామాజిక అభివృద్ధి, ఆరోగ్యం పోషణ విభాగాల్లో సమర్పించిన నాలుగు వినూ త్న యూజ్ కేసులు జాతీయ స్థాయిలో గుర్తింపును సాధించి న సందర్భంగా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని జిల్లా అధికారులు శాలువాతో సన్మానించారు.

## సిపిఆర్ జీవితాన్ని నిలబెడుతుంది




నిర్మల్ జిల్లా ప్రతినిధి ,అక్టోబర్ 13 ,( ప్రజాజ్యోతి ): ఆకస్మికంగా హార్ట్ ఎటాక్ తో గుండె ఆగిపోయిన తరుణంలో సిపిఆర్ తో ఆగిపోయే జీవితం నిలబడుతుందని వైద్యులు డాక్టర్లు రాజేందర్ ,అశిష్ రెడ్డిలు అన్నారు. నిర్మల్ పట్టణంలోని బంగల్ పేట అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం సి పి ఆర్ ఆవశ్యకత పై అవగాహన కల్పించారు. గుండె ఆగిన మనిషిని ఆసుపత్రికి తరలించే వరకు సిపిఆర్ చేయడం వలన బ్రతికించే అవకాశాలు పెంచవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో వైద్యులు మనీష ,రాంచందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా ,ఆరోగ్య, సౌకర్యాలమె రుగు కోసం ఓరి యంటేషన్



ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి ): ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాలలో ఐఈఆర్ పి, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ కు ప్రశస్త యాప్, సిడబ్ల్యూఎస్ ఎ న్, టైటిల్మెంట్స్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పైన ఓరియంటే షన్ ట్రైనింగ్ కార్యక్రమంలో జి ల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొని భవితకేంద్రం ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు, శిక్షణా నిర్వాహకుల కు పలు సూచనలు సలహాలు చేశారు.జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ డైట్ కళాశాల లో ఐఈఆర్ పి లు, స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్స్ కు ప్రశస్త యాప్, సి డబ్ల్యూ ఎస్ ఎన్ టైటిల్మెంట్స్ , టీచింగ్ లెర్నింగ్ మె టీరియల్ పైన ఓరియంటేషన్ ట్రైనింగ్ నిర్వహించడం జరిగిం దన్నారు.ఈ ట్రైనింగ్ ముఖ్య ఉద్దేశం ప్రత్యేక అవసరాలు గ ల పిల్లల విద్యా, ఆరోగ్య సౌక ర్యాలు మెరుగుపరచడం, సి డబ్ల్యూ ఎస్ ఎన్ పిల్లలు ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యా పై ఐఆర్పిఎస్ స్పెషలైజేటర్స్ కు సూచనలు చేశారు. ఈ కా ర్యక్రమంలో ముఖ్యంగా జిల్లా కలెక్టర్ సహకారంతో కొనుగో లు చేసినటువంటి ట్రైనింగ్, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ని పరిశీలించారు. ఈ కార్య క్ర మంలో ట్రైనీ కలెక్టర్ సలోని, జిల్లా విద్యాశాఖ అధికారులు సిఎంఓ అండ్ ఐఈ కో ఆర్డినే టర్ ఉప్పుం తిరుపతి, అధి కారులు, డైట్ కళాశాల ప్రిన్సి పల్ కిరణ్ హాజరయ్యారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై జరిగిన దాడి అమానుషం

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బీహార్ పై జరిగిన దాడి అమానుషమని, ఎం ఎస్ ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షు డు, ఆదిలాబాద్ జిల్లా ఇంఛార్జి సందే కార్తిక్ మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అ ధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎ మ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ ఆధ్వ ర్యంలో నిర్వహించిన నిరసన ధర్నాకు ముఖ్య అతిథిగా ఎం ఎస్. ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి ల్లా ఇన్చార్జి సందే కార్తీక్ మాది గ హాజరై మాట్లాడుతూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జ స్టిస్ బిఆర్. గవాయ్ మీద రాకే ష్ కిషోర్ అనే న్యాయవాది కా లి బూటు విసి రేయడాన్ని తీ వ్రంగా ఖండిస్తున్నామని అన్నా రు.ఇది కేవలం గవాయి మీద జరిగిన దాడి కాదు, ఇది దేశ రాజ్యాంగాన్నీ అనుసరిస్తున్న ప్రతి ఒక్కరి మీద జరిగిన దాడి అని సందే కార్తీక్ మాదిగ తెలి పారు. ఈ దేశంలో ఎన్నో సంవ త్సరాలుగా పెండింగ్ లో ఉన్న అయోధ్య రామ జన్మభూమి కే సు కూడా సుప్రీంకోర్టులోనే పరి ష్కరించబడిందని, ఆ రామ జ న్మ రామ మందిరం కట్టాలని కొందరు, వద్దని కొందరు వాదన లు విని పించారని,1985లో కారంచేడు లో దళితుల పై జ రిగిన ఊచకోత దాడి కేసు 23 సంవత్సరాలు అనంతరం కూ డా సుప్రీంకోర్టు లోనే తీర్పు వ చ్చిందని, అదేవిధంగా కేరళ శ బరిమలైలోకి కూడా స్త్రీలను రాణించాలని కొందరు, వద్దని కొందరు కూడా వాదనలు ప్రతి పాదనలు విని పించారని, అ లాగని చెప్పి మాకు కేసు అను కూలంగా రాలేదని చెప్పి జడ్జి ల మీద, ప్రధాన న్యాయమూ ర్తుల మీద చెప్పులు, బూట్లు విసిరేసినటువంటి చరిత్ర ఇం తవరకు దాఖలు కాలేదని, కేవ లం బిఆర్ గవాయ్ దళితులు కాబట్టే ఈ దాడి జరిగిందని అ న్నారు. ఇది ముమ్మాటికి రా జ్యాంగం పై ప్రజాస్వామ్య స్ఫూ ర్తిపై జరిగిన దాడిగా సమాజ మంతా గ్రహిస్తుందని అన్నారు. ఢిల్లీ పోలీసులు ఈ కేసును సు మోటోగా స్వీకరించి లోతైన వి చారణ చేపట్టి ఈ దాడికి పా ల్పడ్డ ఆ న్యాయవాదిని, ఈ దాడి వెనకాల ఉన్న రాజ్యాంగ విద్రోహ శక్తులను గుర్తించి సమ గ్ర విచారణ చేపట్టి ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం ఇలాంటి సం ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీగా చట్టాలను రూపొందించి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మా ర్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర సీనియర్ నా యకులు కాంబ్లే బాలాజీ మాది గ, ఏం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షు లు పసుల శ్రీకాంత్ మాదిగ సం దూరి వినయ్ సాగర్, ఇండ్ల ఎ ల్లన్న, ఆరేపల్లి గణేష్, కల్లేపల్లి ప్రేమ్ రాజ్, జిల్లా ఉపాధ్యక్షులు బిరూకుంట సుభాష్, చిట్టి రవి, పసుల వేణు మాదిగ , దాసరి రాం ప్రసాద్ మాదిగ, కడదార పూ భూమన్న, తరుడి శంకర్, కొత్తపల్లి రాజేశ్వర్, చెంచు రవి, అనిల్ అలాలి, ఆడేళ్లు, పుల్లూ రి రాజన్న, రాకేష్, అనిల్, నవీ న్, భూమన్న, దాసరి రాజు, అ శోక్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## వరదలో చిక్కుకున్న ఇద్దరు జాలర్లను కాపాడిన అధికారులు

**కడెం, అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):** వరదలో చిక్కుకున్న ఇద్దరు జా లర్లను చాక చక్యంగా వ్యవ హా రించి అధికారులు కాపాడారు. నిర్మల్ జిల్లా కడెం మండలంలో ని లక్ష్మీసాగర్ గ్రామ సమీపం లో గల గోదావరి కుర్రులో ఇద్ద రు యువకులు రాజ్ కుమార్, రాజేష్ చేపలు పట్టడానికి వెళ్లా రు. ఈ క్రమంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో ఒక్క సారిగా గోదావరిలో వరద ఉ ధృతి పెరిగింది. దీంతో ఇటు వై పు రాలేక ఇద్దరు యువకులు అక్కడే చిక్కుకుపోయారు. దీం తో గ్రామస్తులు మండల రెవె న్యూ, పోలీసు అధికారులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న అ ధికారులు స్థానిక జాలర్ల సహా యంతో ఇద్దరిని తెప్పలపై ఇ టువైపు ఒడ్డుకు సురక్షితంగా తీసుకువచ్చారు. దీంతో అంద రూ ఊపిరి పీల్చుకున్నారు.

## ఏఐసీసీ పరిశీలకులను కలిసిన మైనారిటీ అధ్యక్షులు జునైద్ మెమన్

**నిర్మల్,అక్టోబర్, 13,(ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లాలో కేంద్రంలో ఈరోజు నూతన జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల ఎంపిక నేపథ్యంలో ఏఐసీసీ ఆదేశాల మేరకు నిర్మల్ జిల్లా పరిశీలకులు అజయ్ సింగ్ గారిని పీసీసీ పరిశీలకులు సోమవారం మంజులాపూర్ రోడ్డులోని మారుతి ఇన్ హోటల్ లో సంఘటన శ్రీజన్, అభియాన్ కార్యక్రమంలో కలిసి వారికి సన్మానం చేసిన నిర్మల్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు జునైద్ మెమన్






# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**ఉట్నూర్ సమగ్ర గిరిజన అభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా**

**ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో అంది న దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరి ష్కరించే విధంగా చర్యలు తీ సుకోవాలని ఉట్నూరు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజె క్టు అధికారి ఖుష్బూ గుప్తా అ న్నారు. సోమవారం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కా ర్యక్రమంలో వివిధ సమస్యల పై అర్జీదారుల నుండి దరఖా స్తులు స్వీకరించారు. మంచి ర్యాల మండలం మందమర్రి గ్రామానికి చెందిన అమృత త నకు ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టామం జూరు కోరుతూ అర్జీ సమర్పిం చారు. నార్నూర్ మండలం భీంపూర్ గ్రామానికి చెందిన తి రుపతి తనకు ఏదైనా ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ స మర్పించారు. నార్నూర్ మండ లం ఉమ్రి గ్రామానికి చెందిన సునీల్ తనకు ఎంబిబిఎస్ చ దువుల కొరకు ఫీజు మంజూ రు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండల కేంద్రానికి చెందిన సవ ర్ణ తనకు ఇందిరమ్మ ఇల్లు మం జూరు చేయాలని కోరుతూ అ ర్జి సమర్పించారు. గాదిగూడ మండలం రాయిగూడ గ్రామా నికి చెందిన ఆత్రం సునీబాయి తనకి సోలార్ యూనిట్ ఇప్పిం చాలని కోరుతూ దరఖాస్తు స మర్పించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు పింఛన్, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరో సా, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవె న్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని దరఖాస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను సంబం ధిత శాఖల సమన్వ యంతో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఈ నె ల 17వ తేదీ నుండి గుడి రేవు లో గల ఆదివాసుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ పద్మల్ పూరి కాకో ఏత్మా సార్ ఆలయ ప్రాంగణం లో జరగనున్న గుస్సాడీ, దం డారి, దర్బార్ ఉత్సవాలు సం బంధించిన గోడ ప్రతులు, ఆ హ్వాన పత్రికలు ఆవిష్కరించా రు. ఈ కార్యక్రమంలో సంబంధి త అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ పరిశీలకు లను కలిసి న కంది శ్రీనివాస రెడ్డి

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి):** డీసీసీ అధ్యక్షుల నియామకం కోసం నిర్మల్ జిల్లా పర్యటనకు విచ్చేసిన ఏఐసీసీ పరిశీలకులు కర్నాటక మాజీ ముఖ్యమంత్రి తనయుడు ప్రస్తుత కర్ణాటక రా ష్ట్ర జేవర్గి నియోజక వర్గ ఎమ్మె ల్యే, కళ్యాణ్ కర్ణాటక రీజియన్ డెవలప్‌మెంట్ బోర్డు అధ్యక్షు డు మూడు సార్లు కర్ణాటక శా సనసభకు ప్రాతినిధ్యం వహిం చిన అజయ్ సింగ్ ను ఆదిలా బాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇం చార్జి కంది శ్రీనివాస రెడ్డి నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఓ హోటల్ లో మర్యాద పూర్వకంగా కలి శారు. శాలువాతో సత్కరించి ఆదిలాబాద్ నియోజకవర్గం గు రించి వివరించారు. అనంతరం పలువిషయాల పై చర్చించా రు.



# "పోలీస్ ఫ్లాగ్ డే-2025" సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు

**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,**



**మంచిర్యాల, 13, అక్టోబర్ (ప్రజాజ్యోతి) :** "పోలీస్ ఫ్లాగ్ డే-2025" సందర్భంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,తెలిపారు. పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం "పోలీస్ ఫ్లాగ్ డే " సందర్భంగా దేశం కోసం ప్రాణాలు అర్పించిన ధైర్యవంతులైన పోలీసు సిబ్బందిని స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ ( ఎస్ ఏ రైటింగ్, వెయిటింగ్ కాంపిటీషన్) లను నిర్వహించడం జరుగుతుందని రామగుండం పోలీస్ కమీషనర్ సోమవారం తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని అన్నారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ లోగా సమర్పించాలని, ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని, అంతే కాకుండా రామగుండం పోలీస్ కమీషనరేట్ స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని సీపీ సూచించారు.

# ఎస్ జి ఎఫ్ అండర్14 విభాగంలో తైక్వాండో రాష్ట్ర స్థాయిలో రజిత పథకం....

**సాధించిన రివిలేషన్ పాఠశాల విద్యార్థి నాగుల శశివర్ధన్**



**మంచిర్యాల, 13,అక్టోబర్ ( ప్రజా జ్యోతి ):** ఈ నెల 8 న లక్షెట్టిపేటలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన జోనల్ స్థాయి అండర్ 14 విభాగంలో మంచిర్యాల రివిలేషన్ పాఠశాల విద్యార్థి నాగుల శశివర్ధన్ ప్రథమ స్థాయిలో నిలిచారు. నిజామాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో రజిత పథకాన్ని సాధించాడనీ తెలుపుటకు గర్విస్తున్నామని పాఠశాల కరస్పాండెంట్ రావిపోలు విష్ణువర్ధన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి శశివర్ధన్ ను ప్రోత్సహించిన శశివర్ధన్ తల్లిదండ్రులు సౌందర్య, శ్రీనివాస్ లను మాస్టర్ జీ.అరుణ్ కుమార్ ను పాఠశాల కరస్పాండెంట్ రాపోలు విష్ణువర్ధన్ రావు, పాఠశాల ప్రిన్సిపాల్ మద్దెర్ల ప్రశాంత్ లు అభినందించారు.




# అదిలాబాద్ డిసిసి అధ్యక్షుడి నియామకం కోసం కసరత్తు

**అడుగులు వేస్తున్న టిపిసిసి**

**అదిలాబాద్ డిసిసి అధ్యక్ష పద వికి లైన్ క్లియర్**

**నేడు ఆదిలాబాద్ కు ఏఐసీసీ పరిశీలకుని రాక బి ప్రత్యేక స మావేశం**

**ఆదిలాబాద్ బ్యూరో, అక్టోబర్ 13, (ప్రజా జ్యోతి):** అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ క మిటీ అధ్యక్షుడి నియామకం కోసం ఆ పార్టీ అధిష్టానం లైన్ క్లియర్ చేసింది. గత కొంత కా లం నుంచి జిల్లా కాంగ్రెస్ కమి టీ అధ్యక్ష పదవిని పెండింగ్ లో పెట్టింది. డిసిసి అధ్యక్ష పద వికి అభ్యర్థి లేకపోవడం వల్ల ఇంతకాలం అధిష్టానం మౌనం గా ఉండిపోయింది. ఉమ్మడి జి ల్లా వ్యాప్తంగా అన్ని జిల్లాలకు డిసీసీ పదవులు భర్తీ చేసిన ప్పటికీ కేవలం ఆదిలాబాద్ డి సిసిని భర్తీ చేయకుండా పెం డింగ్ లో ఉంచింది. అదిలాబా ద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని బీసీలకు లేదా మైనారి టీలకు ఇవ్వాలని ఆ పార్టీ మొ దటి నుంచి యోచిస్తుంది. కాం గ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు అధిక ప్రాధాన్యత ని స్తున్న తరుణంలో అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవిని సైతం బీసీలకు ఇవ్వా లనే యోచనలో ఉన్నట్లు తెలు స్తోంది. అయితే మారిన పరి స్థితుల్లో అందరినీ కలుపుకొని పోయే, పార్టీ కోసం కష్ట పడే, సీనియర్ నాయకుడికి ఇవ్వా లని అధిష్టానం యోచనలో ఉ న్నట్లు తెలుస్తోంది. రానున్న ఎ న్నికల్లో అందరినీ కలుపుకొని పోయే అభ్యర్థులను గెలిపించే సత్తా గల నాయకుడిని పార్టీ అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలో మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్, జిల్లాలకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ప దవులను గతంలోని భర్తి చే సింది. అయితే వారిని మార్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోం ది. ఆదిలాబాద్ జిల్లా కాంగ్రె స్ కమిటీ అధ్యక్ష పదవిని సై తం భర్తీ చేసేందుకు పలు మార్లు ప్రయత్నించి చివరికి దానిని వాయిదా వేస్తూ వచ్చింది. జి ల్లా కాంగ్రెస్ కమిటీకి అధ్యక్ష ప దవి కోసం గతంలో అనేక మం ది సీనియర్లు పోటాపోటీగా ప్ర యత్నించారు. ఇంకా ప్రయ త్నం చేస్తూనే ఉన్నారు. ఈ డి సిసి అధ్యక్ష పదవిని దక్కించు కునేందుకు తెలంగాణ కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి మొదటి వరుసలో ఉన్నా రు. ఆ తర్వాతే వరుసలో ఇటీ వలే గత అసెంబ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్ పార్టీలో చేరిన కంది శ్రీనివాసరెడ్డి కూడా రెండ వ వరుసలో నిలిచారు. వీరిద్దరి మధ్య డిసిసి అధ్యక్ష పదవి కో సం పోటాపోటీ ఏర్పడింది. గ తంలో ఏఐసీసీ కార్యదర్శి, తె లంగాణ రాష్ట్ర ఇంచార్జ దీపా దాస్ మున్షి ఆదిలాబాద్ లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశా నికి వచ్చిన నేపథ్యంలో డిసిసి అధ్యక్ష పదవి పై కసరత్తును చేసింది. అయితే సరియైన అ భ్యర్థి లేకపోవడం వల్ల అధ్యక్ష పదవిని నియామకం వాయిదా వేసింది. గత ఎన్నికల ముందు కొందరు సీనియర్ నాయకులు పార్టీ వ్యతిరేక కార్యకలాపాల కు పాల్పడ్డారనే నేపంతో పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. అసెం బ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసి న కాంగ్రెస్ పార్టీ మధ్యలో వారి ని పార్టీలో మళ్లీ చేర్చుకునే ప్ర యత్నం జరిగినప్పటికీ వారి చేరికను కొందరు వ్యతిరేకించ డం వల్ల తిరిగి వారి చేరిక వాయిదా వేసింది. అప్పటి నుంచి డిసిసి అధ్యక్ష పదవి కోసం జిల్లాలో ఆ పార్టీకి అభ్య ర్థి కరువయ్యాడు. నిర్మల్ లో శ్రీహరి రావు జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతుండగా మంచి ర్యా ల జిల్లా అధ్యక్షులుగా మంచి ర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సతీమణి కొక్కిరాల సు రేఖ కొనసాగుతున్నారు. కొము రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అ ధ్యక్షులుగా ఎమ్మెల్యే ప్రేమ్ సా గర్ రావు సోదరుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు కొనసాగు తున్నారు. ఈ ముగ్గురు కూడా ఒకే వెల్మ సామాజిక వర్గానికి చెందినవారు కావడం వల్ల వారిలో ఒకరిద్దరిని మార్చే అవ కాశం ఉందని దిలాబాద్ ను బీసీలకు లేదా మైనారిటీలకు, లేదా రెడ్డి సామాజిక వర్గానికి కేటాయించాలన్నది పార్టీ అధి ష్టానం నిర్ణయం. ఆదిలాబాద్ డిసిసి పదవి కోసం రెడ్డి సామా జిక వర్గానికి చెందిన కంది శ్రీని వాసరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గోక గ ణేష్ రెడ్డి తదితరులు తీవ్ర ప్ర యత్నాలు జరిపారు. అయితే మధ్యలో జిల్లా అధ్యక్ష పదవిని బీసీ సామాజిక వర్గానికి చెంది న సీనియర్ నాయకుడు భజా ర్ హత్నూర్ మండల జెడ్పిటిసి సభ్యుడు మల్లెపూల నర్సయ్య ను నియమించే అవకాశాలు క నిపించాయి. కానీ కొందరు పా ర్టీలోని సీనియర్ నాయకులు వ్యతి రేకించడం వల్ల ఆయన నియామకం వాయిదా పడిం ది. మొదట్లో డిసిసి అధ్యక్ష పదవిని ఇస్తామని నిర్ణయించి న టిపిసిసి చివరికి ఆయనకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవిని అంటగట్టింది. ఆ త ర్వాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఏదో ఒక డిసిసి అ ధ్యక్ష పదవిని గిరిజనులకు ఇవ్వాలని అధిష్టానం నిశ్చ యించినట్లు తెలిసింది. గతం లో జిల్లా కాంగ్రెస్ పార్టీలో గిరిజ నులు అంతగా సీనియర్ నా యకులు లేకపోవడం వల్ల గిరిజనులకు ఇవ్వలేక పోయిం ది. గిరిజనులుగా ఉన్న సీనియ ర్ నేతలు అంతా ఇటీవలే కాం గ్రెస్ పార్టీ లో చేరిన వారే. ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎంపీ సోయం బాపూ రా వుకు డిసిసి పదవి ఇవ్వాలని అప్పట్లో అధిష్టానం యోచించి సోయంకు ఇస్తే వ్యతిరేకత వ చ్చే అవకాశాలు ఉన్నాయని భావించి తిరిగి ఆ పదవిని భర్తీ చేయడంలో వాయిదా వేసు కుంది. అయితే ప్రస్తుతం జిల్లా అధ్యక్ష పదవి కోసం సరైన అ భ్యర్థి లేకపోవడం వల్ల ఆ పార్టీ ఇంతకాలం కసరత్తును జరిపిం ది. త్వరలో అదిలాబాద్ డిసిసి పద విని భర్తీ చేసే యోచనలో అధి ష్టానం నిమగ్నమై ఉన్నట్లు స్ప ష్టమవుతుంది. తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జిగా మీనాక్షి నట రాజన్ వచ్చి అనంతరం రా ష్ట్రంలో నామినేటెడ్ పద వుల తో పాటు పార్టీ సంస్థాగత పద వులను సైతం భర్తీ చేయ డం లో వేగం పెరిగింది. కొత్తగా టిపి సిసి అధ్యక్ష పదవిని బీసీ సా మాజిక వర్గానికి చెందిన మహే ష్ గౌడ్ కు కేటాయించి సంస్థా గత పదవులు అన్నింటి ని భర్తీ చేయడంలో నిమగ్న మైంది. స్థానిక సంస్థలు, గ్రామ పంచా యతీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఆ లోపే భర్తీ చేసే యువచనలో అధిష్టానం ఉన్న ట్టు తెలుస్తోంది. ఉమ్మడి జిల్లాలోని అన్ని జ డ్పి స్థానాలను దక్కించుకునే ప్రయత్నంలో నిమగ్నమై ఉన్న ట్లు తెలుస్తోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి పశ్చిమ జి ల్లాలో కేవలం ఒకే ఒక ఎమ్మె ల్యే స్థానం ను దక్కించుకుంది. అయితే ఈసారి స్థానిక సంస్థల పై అధిష్టానం గురిపెట్టింది. ఇం దులో భాగంగానే గతంలో పార్టీ నుంచి వెళ్లిన వారందరినీ తిరి గి పార్టీలో చేర్చుకుంటుంది.

### నేడు సంఘటన్ శ్రుజన్ అభి యాన్ కార్యక్రమం ఏఐసీసీ పరి శీలకుల సమావేశం

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో డిసీసీ ల నియామక ప్రక్రియలో భాగంగా నేడు (14) మంగళ వారం సాయంత్రం 5-30 గంట లకు పట్టణంలోని గాయత్రి గా ర్డెన్ లో ఏఐసీసీ పరిశీలకులచే సమావేశం ఉంటుందని ఆది లాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మీటింగ్ కు కర్నాటక మాజీ ముఖ్యమంత్రి తనయుడు, ప్ర స్తుత కర్ణాటక రాష్ట్ర జేవర్గి ని యోజక వర్గ ఎమ్మెల్యే, కళ్యా ణ్ కర్ణాటక రీజియన్ డెవలప్ మెంట్ బోర్డు అధ్యక్షుడు, మూ డు సార్లు కర్ణాటక శాసనసభకు ప్రాతినిధ్యం వహించిన ఏఐసీ సీ పరిశీలకులు అజయ్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరుకాను న్నారని తెలిపారు.ఆదిలాబాద్ నియోజక వర్గంతో పాటు గాది గూడ, సిరికొండ, నార్నూర్, ఉ ట్నూర్ , ఇంద్రవెల్లి మండలాల సమీక్ష కూడా ఉంటుంద న్నా రు. ఆదిలాబాద్ అసెంబ్లీ ని యోజక వర్గంలోని నాయకులు ఆయా మండలాల నాయకు లు కార్యకర్తలు సమావేశానికి హాజరు కావాలని ఆయన కో రారు.

## దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హెూమియోపతి వైద్యం ఉత్తమం

నస్పూర్,అక్టోబర్ 13, ప్రజా జ్యోతి : దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హెూమియోపతి వైద్యం మెరుగైనదని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జాతీయ ఆయుష్ పథకం క్రింద ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా హెూమియోపతి వైద్య శిబిరంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికా డా. అనిత, వైద్య శిబిరం ఇంచార్జ్ డా. స్పందనలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ వైద్య విధానం ఎన్నో దేశాలకు ఆదర్శంగా నిలిచిందని, దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రణలో హెూమియోపతి మెరుగైన వైద్య విధానం అని తెలిపారు. ఆయుర్వేదం, యునాని, అల్లోపతి లాంటి అనేక ప్రత్యామ్నాయ వైద్య విధానాల ద్వారా వ్యాధులను నియంత్రించవచ్చని, మధుమేహం, రక్తపోటు, ఇతర దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణలో హెూమియోపతి మెరుగైన ఫలితాలను ఇస్తుందని తెలిపారు. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా జాతీయ ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసి



ప్రజలకు వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. హెూమియోపతి వైద్యం తక్కువ ఖర్చుతో కూడుకుందని, మందుల వినియోగం వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని తెలిపారు. మీడియా ద్వారా ప్రజలందరికీ అవగాహన కల్పించి శిబిరాన్ని సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

జన్నారం,అక్టోబర్13(ప్రజాజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టంలో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో భూ సంబంధిత సమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కారం పరిష్కరించడం పై ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లాలోని జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి సంబంధించిన భూ సమస్యను అతి తక్కువ సమయంలో పరిష్కరించినందుకు గాను సంబంధిత గ్రామస్తులు సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి మొక్కను అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల సంబంధిత దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులు, మొఖా, సర్వే నెంబర్లు ఇతర పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని, ఇందు కొరకు రాజస్వ మండల అధికారి, తహసిల్దార్, ఆర్.ఐ. లతో బృందాన్ని ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మిస్సింగ్ సర్వే నెంబర్, ప్రాంతాల మార్పు, ప్రభుత్వ భూములు, సాదాబైనమా, అటవీ భూములు, హద్దుల నిర్ధారణ, ఇతర భూములకు సంబంధించి భూ



భారతి కార్యక్రమంలో పొందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. భూ వివాదాలపై న్యాయస్థానం కంటే ముందు తమను సంప్రదిస్తే సమగ్ర విచారణ జరిపి అసలైన పట్టదారులకు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని, న్యాయస్థానాలలో కొనసాగుతున్న భూ వివాదాలకు సంబంధించిన కేసులపై ఎలాంటి చర్యలు తీసుకోబడవని తెలిపారు. జన్నారం మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన 457 ఎకరాలకు సంబంధించిన 170 కుటుంబాలు దాదాపు 100 సంవత్సరాలుగా భూ సమస్యలతో బాధపడుతున్నారని, క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి సమస్యను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సృజనాత్మక బోధన ఎంతో అవసరం

లక్షెట్టిపేట,అక్టోబర్ 13( ప్రజాజ్యోతి) : భౌతిక శాస్త్రంలో సృజనాత్మక బోధన ఉపాధ్యాయులకు ఎంతో అవసరమని మండల విద్యాధికారి శైలజ అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల సాంఘిక సంక్షేమ కళాశాలలో జన్నారం,దండేపల్లి, లక్షెట్టిపేట మండలాల ఉపాధ్యాయులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సృజనాత్మకత తో కూడిన బోధన పద్ధతులు విద్యార్థులకు జీవితాంతం గుర్తుకు ఉంటాయని, ఉపాధ్యాయులు ఆ దిశగా ఆలోచించాలని సూచించారు. ముఖ్యంగా ఫిజికల్ సైన్స్ లో బోధన ప్రమాణాలు ఎంతో అవసరమని ఆమె వివరించారు. ఏ బుక్ ఆన్ డిజిటల్ లిటరసీ గురించి మూడు రోజులు ఉపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు సమాజంలో వస్తున్నా మార్పులకనుగుణంగా తమను తాము మలచుకోవాలని హితబోధ చేశారు. గురుకుల పాఠశాలలో అన్ని సౌకర్యాలతో కూడిన కంప్యూటర్ ల్యాబ్ లో శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బోధనలో నూతన పద్ధతుల ద్వారానే విద్యార్థులకు న్యాయం చేయగలమన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ రమ కళ్యాణి, ఎస్ ఆర్పీ లు రాజన్న, అంజన్న, ఆర్పీ లు ఏం శ్రీనివాస్,ఎన్ శ్రీనివాస్, రాజేందర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## కాసిపేట లో కామ్రేడ్ గుండా మల్లేష్ 5 వ వర్ధంతి

కాసిపేట అక్టోబర్ (ప్రజా జ్యోతి): కాసిపేట మండల కేంద్రంలో సోమవారం కామ్రేడ్ గుండా మల్లేష్ 5 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు అనంతరం ఆయన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దాగం మల్లేష్ మండల కార్యదర్శి జాడి పోశం, కురిసింగ్ హనుమంతరావు, దాడి గట్టయ్య, గట్టు సర్వేశం, దాగం రాజలింగం, బండారి సత్తయ్య,పులి శంకర్, దుర్గం పోశం, వెంకటేష్, పాల్గొన్నారు

## బిజెపి నుంచి బీఆర్ఎస్‌లోకి బారి చేరికలు



కాగజ్‌నగర్ రూరల్: అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి): కొమరంభీం జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. చింతలమానేపల్లి మండలం లంబడ్ హెట్టి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కాగజ్‌నగర్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప గారి నివాసంలో జరిగిన కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణ గారి సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. పార్టీలో చేరిన నాయకులకు కోనేరు కృష్ణ గారు గులాబీ కండువా వేసి బీఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోనప్ప గారి ప్రజాసేవా ధోరణి, నియోజకవర్గ అభివృద్ధి పట్ల కట్టుబాటు చూసి మేము బీఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నాం. ఆయన నేతృత్వంలో సిర్పూర్ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని మాకు నమ్మకం ఉంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో చింతలమానేపల్లి మండలానికి చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు, పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సిర్పూర్ నియోజకవర్గంలో కోనప్ప గారి ప్రజాధార మరింత బలపడుతున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## ఓ.సీ.పీ ని సందర్శించిన డైరెక్టర్ కె.వెంకటేశ్వర్లు.

మందమర్రి, అక్టోబర్ 13 (ప్రజాజ్యోతి): ఏరియాలోని కే.కే ఓ.సి.పీ.ని కె.వెంకటేశ్వర్లు డైరెక్టర్, ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణలు కలిసి సందర్శించారు. ప్రాజెక్టు స్థితిగతుల పై అధికారుల నుండి వివరాలు



తెలుసుకొని, అనంతరం పీవోబీ ప్లాంట్ మరియు వ్యూ పాయింట్ ను సందర్శించి మైనింగ్ కార్యకలాపాలను డైరెక్టర్ పరిశీలించారు. అనంతరం కే.కే. ఓ.సి.పీ.కి చెందిన కన్వేయర్ ఆపరేటర్ దొమ్మటి రవీందర్ కుమారుడు దొమ్మటి ప్రవీణ్ కుమార్ ఎక్సైజ్ శాఖలో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (గ్రూప్%-×% పోస్టుకు ఎంపికైన సందర్భంగా డైరెక్టర్ ఆయనను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కృషి, పట్టుదలతో ఏదైనా సాధ్యమని, ఈ విజయాన్ని అందరూ ఉద్యోగులు, కార్మికులు ప్రేరణగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కే.కే ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం. మల్లయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్. వెంకట వంశీధర్, మేనేజర్ కె. రామరాజు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించి పలు సూచనలు చేసిన మండల వ్యవసాయ అధికారి

**టకాసిపేట అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి):** కాసిపేట మండలం లోని మల్కేపల్లి గ్రామంలో సోమవారం వరి పొలాలను సందర్శించిన మండల వ్యవసాయ అధికారి చల్ల ప్రభాకర్ రెడ్డి రైతులకు పలు సూచనలు చేశారు ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ప్రస్తుతం వరి పంటలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు, కాండం తొలిచే పురుగు ఆకు ముడత పురుగు అధికంగా ఉంది అని వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణ కు యూరియా వాడకాన్ని తగ్గించాలి అని కార్బెండజిమ్ 400 గ్రా లేదా అజాక్సీ స్ట్రోబిన్ 200 మీ. లీ. ం స్ట్రెప్టో మైసిన్ సల్ఫేట్ 40 గ్రా ఒక ఎకరాకు 200 లీ నీటిలో కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు. కాండం తొలిచే పురుగు నివారణకు క్లోరాంట్రినిలిప్రోల్ 0.4% గుళికలు 4 కిలోలు ఒక ఎకరాకు చల్లాలి అని లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 60 మి.లీ. లేదా ఐసోసైక్లోసెరమ్ 18% ఎస్సీ 120 మి.లీ. నీ 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేయాలి అని సూచించారు ఆకు ముడత పురుగు నివారణ కు క్లోరాంట్రినిలిప్రోల్ 60 మి. లీ. ఒక ఎకరాకు లేదా క్లోరాంట్రినిలిప్రోల్ లామ్డా సయహాలోత్రిన్ 80 మీలీ ఒక ఎకరాకు లేదా క్లోరాంట్రినిలిప్రోల్ ల్యుఫెన్యూరాన్



50 మీలీ ఒక ఎకరాకు లేదా నోవాల్యూరెన్ 5.25%o ఇండోక్సాకార్బ్ 4.5% 350 మి. లీ ఒక ఎకరాకు లేదా 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేయాలి, వరి లో అగ్గి తెగులు నివారణ కు ట్రైసైక్లోజోల్ 120 గ్రా. ఒక ఎకరాకు 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేయాలి అని వరి లో ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో పాము పొడ తెగులు వచ్చే అవకాశం ఉంది అని తెలిపారు నివారణ కు ప్రాపికోనజోల్ 200 మీ. లీ. లేదా హెక్సాకోనజోల్ 400 మీ. లీ. ఒక ఎకరాకు 200 లీ. నీటి లో కలిపి పిచికారి చేయాలి అని అలాగే జింకు లోప నివారణకు వరి నాటిన 45 రోజుల లోపు చెలామిన్ జింక్ 400 గ్రా 200 లీ నీటిలో కలిపి పిచికారి చేయాలి అని తెలిపారు

## ప్రజావాణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి.

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి అక్టోబర్ 13 ప్రజా జ్యోతి:** వివిధ సమస్యల పరిష్కారం కొరకు ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు చేస్తున్న దరఖాస్తులపై సంబంధిత శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మందమర్రి మండలం గద్దరాగడి గ్రామానికి చెందిన కట్కూరి దేవేందర్ రెడ్డి తాము గతంలో 6 మంది కలిసి భూములు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నామని, రెవెన్యూ శాఖ జారీ చేసిన పట్టాలో విస్తీర్ణం వివరాలు తప్పుగా నమోదు చేయడం జరిగిందని, సవరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రామకృష్ణాపూర్ ప్రాంతానికి చెందిన మారుపెల్లి పోచమ్మ తన భర్త మరణించినందున వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమారం మండలం పోతనపల్లి, ఆర్ %ఽ% ఆర్ కాలనీవాసులు తమ భూములు గొల్లవాగు ప్రాజెక్టులో ముంపుకు గురయ్యాయని, ఈ క్రమంలో తమ గ్రామానికి కేటాయించిన ప్రయోజనాల వివరాలు అందించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం 11వ వార్డుకు చెందిన కల్వల ప్రేమలత ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమ పేర్లు వచ్చినప్పటికీ, కొందరు కక్షపూరితంగా ఇండ్ల పట్టా రాకుండా అడ్డుకుంటున్నారని, తనకు ఇందిరమ్మ ఇండ్ల పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామానికి చెందిన మంద అనిత మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురి కాకుండా కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలోని వెంకటేశ్వర, తిరుమల టౌన్ షిప్ కాలనీవాసులు తమ కాలనీలలో కనీస మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూరు మండలం చాకేపల్లి గ్రామానికి చెందిన సోదర అంకమ్మ తనకు తనకు అంగన్వాడి కేంద్రంలో ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండలం రాజారాం గ్రామానికి చెందిన సూదు బాపు తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేస్తారు. ప్రజావాణి కార్యక్రమంలో 43



దరఖాస్తులు అందాయని, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన సి.పి.ఆర్. అవగాహన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, వైద్యాధికారులతో కలిసి పాల్గొన్నారు. సి పి ఆర్ ప్రాముఖ్యత, సి పి ఆర్ చేయడం పై వైద్యాధికారులు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో గుండె ఆగిన వ్యక్తికి వెంటనే చేయవలసిన ప్రాణ రక్షణ చర్య అని తెలిపారు. అనంతరం జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నీట్ పరీక్షల్లో 432 మార్కులు సాధించి నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎం. బి. బి. ఎస్. సీటు సాధించిన మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థిని సపురా ఫాతిమాను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మీ రెడ్డి రాజేశ్వరి, ప్రాంతీయ స్థాయి సమన్వయకర్త డా.రాజేందర్ లతో కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండల కేంద్రానికి చెందిన సపురా ఫాతిమా మంచిర్యాల పట్టణంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్య అభ్యసించి అత్యున్నత ప్రతిభ కనబరిచి వైద్య కళాశాలలో సీటు పొందడం అభినందనీయమని తెలిపారు. నాణ్యమైన విద్య అందించి మైనారిటీ విద్యార్థులను శక్తివంతం చేయడంలో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు శ్రీలత, ప్రత్యూష, కోటేశ్వరరావు, సుధాకర్ నాయక్, ప్రసాద్, ప్రోగ్రాం అధికారి శివ ప్రతాప్, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, విజిలెన్స్ అధికారులు తాహెరుద్దీన్, అబ్దుల్ నజీర్, విద్యా సమన్వయకర్తలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రహదారి దిగ్బంధం

**మందమర్రి టౌన్ అక్టోబర్ 13 ప్రజా జ్యోతి:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు హైకోర్టు స్టే నేపథ్యంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపు మేరకు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిళ్ళ శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు ముదారపు శేఖర్ ల ఆధ్వర్యంలో మందమర్రి పట్టణంలోని మార్కెట్ రహదారిపై బైఠాయించి నిరసన తెలిపిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిళ్ళ శ్రీనివాస్, పట్టణ యూత్ అధ్యక్షులు ముదారపు శేఖర్ లు మాట్లాడుతూ ఉత్పత్తి, ఉత్పాదక కులాలుగా ఉన్న బీసీలను ఎన్నో ఏళ్లుగా అణిచివేస్తూ, బీసీల హక్కులను కాలరాస్తున్న అగ్రవర్ణాల కుట్రలు ఇకనైన మానుకుని బీసీల హక్కుల కోసం పోరాడుతున్న వారికి మద్దతు ఇవ్వాలని వారు కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల్లోనే కాకుండా విద్య, ఉద్యోగ మరియు చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించినపుడే బీసీ రాజ్యాధికారంసాధ్యమవుతుందని,ఆదిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాలని కోరారు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో బీసీ హక్కుల కోసం ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని, బీసీ హక్కుల కోసం అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలపాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు తడిగొప్పుల రవిరాజా, మద్ది వేణుగోపాల్, మహారాజుల సంపత్, ఎండి కలీం, %ఏ% శంకర్, జమల్పూరి సత్యనారాయణ, యోగానంద రావు యూత్ నాయకులు అరకటి రవీందర్, ముష్కే అఖిల్, శ్రావణ్ కుమార్, చీర్ల రాజు, ఎండి వసీం, పున్నం రాజు, ఓమేశ్వర్, కళ్యాణ్, నవీన్, నెల్లి వీరయ్య, బల్ల శంకర్, రమేష్, దయ్యాల సదయ్య, జక్కుల రాజం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## సీ.ఎం.పి.ఎఫ్ అధికారులతో సమావేశం.

**మందమర్రి, అక్టోబర్ 13(ప్రజాజ్యోతి):** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో సోమవారం ఎస్.ఓ.టు జి.ఎం విజయ్ ప్రసాద్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్-1 హరి పచౌరి, ఏరియాలోని యూనియన్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు. నూతన పెన్షన్ స్కీం, ప్రావిడెంట్ ఫండ్, సీ.ఎం.పి.ఎఫ్ (భవిష్య నిధి), తదితర అంశాల పై చర్చించారు. సీ.ఎం.పీ.ఎఫ్ అధికారులు రివైజ్డ్ పి.పి.ఓ (పెన్షన్ పేమెంట్ ఆర్డర్) పత్రాలను సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టీ.యూ.సీ మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, ఇన్చార్జి పర్సనల్ మేనేజర్ ఆసిఫ్, కే. గోవర్ధన్ రీజినల్ కమిషనర్%-%2, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ సెక్రటరీ అక్బర్ అలీ, జి.ఎం స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి రమణ, యూనియన్ నాయకులు లింగయ్య, అన్ని గనుల సంక్షేమాధికారులు పాల్గొన్నారు.



## కోనప్ప అనుచరుడు బషా రత్ ఖాన్ వేధింపులు భరించలేక గడ్డి మందు తాగి ఆత్మ హత్యయత్నం... బోర్కుట్ మల్లయ్య,రైతు..



చింతల మానేపల్లి:అక్టోబర్ 13,(ప్రజా జ్యోతి): కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బెజ్జుర్ మండలం లోని మర్తిడి గ్రామానికి చెందిన బోర్కుట్, మల్లయ్య,మీడియాతో మాట్లాడుతూ నిరుపేద రైతును, దళిత కుటుంబానికి చెందిన వారమని. భార్య,(సుశీల) ఆనందరావు, విద్యాసాగర్, 2కుమారులు ఉన్నారని, కుటుంబం రోజు కూలి నాలి, పొలం పనులు చేస్తూ జీవనోపాధి గడుపుచున్నాము. గత 4రోజుల క్రితం నుండి మర్తిడి గ్రామానికి చెందిన బషరత్ ఖాన్ నన్ను రోజు పిలిచి బయ భ్రాంతులకు గురి చేస్తూ నాపై అవమాన పరిచిన ట్లు అక్రమ కేసుబానైంచి నన్ను భాషరత్ ఖాన్, బెజ్జుర్ పోలీస్ లు రోజు బెదిరిస్తున్నారని, ఇంటికి రోజు వస్తున్నారని, వీరి బాధలు భరించలేక గడ్డి మందు తాగనాని,అమాయక రైతు,మాల్లయ్యఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులు,సుశీల మాట్లాడుతూ 4రోజుల నుండి బెదిరిస్తు, ఇబ్బందులు పెడుతున్నారని వేధింపులు భరించలేక మందు తాగారాని తెలిపారు. చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి కాగజ్ నగర్ తరలించారు, అక్కడనుండి మెరుగైనచికిత్స కొరకు మంచె రియల్ ఆసుపత్రికి తరలించారు. మా కుటుంబానికి ఎలాంటి ప్రాణహాని జరిగిన వీరే బాధ్యులు అని హెచ్చరించారు. మా కుటుంబానికి రక్షణ కల్పించి వేధింపులకు గురి చేస్తున్న బాసరత్ ఖాన్ పై కఠిన చర్యలు తీసుకో వాలని,పోలీస్ఉన్నత అధికారులను వేడుకొంటున్నారు..

## సుప్రీంకోర్టు చీఫ్ జడ్జి బిఆర్ గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ నల్లజెండాలతో భారీ ప్రదర్శన





మంచిర్యాల ,13,అక్టోబర్ (ప్రజాజ్యోతి ) : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సుప్రీంకోర్టు చీఫ్ జడ్జి బిఆర్ గవాయిపై జరిగిన దాడి నిరసిస్తూ సోమవారం ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్ అధ్యక్షతన మంచిర్యాల కలెక్టర్ కార్యాలయం ముందు నల్లజెండాలతో భారీ ప్రదర్శన నిర్వహించి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మంచిర్యాల జిల్లా ఇన్చార్జి లింగంపల్లి శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ, భారతదేశ అత్యున్నత ప్రధాన న్యాయమూర్తి పై దాడి జరగడం అంటే భారతదేశం మీద దాడి జరిగినట్టే అని దాడి చేసినటువంటి నిందితున్ని వెంటనే అరెస్టు చేయాలని, నిందితుని వెనుక ఎంతమంది ఉన్నారో వారిపై పూర్తి విచారణ జరిపించి వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో దేశవ్యాప్త ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు .ఈ కార్యక్రమం లో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుందిళ్ల మల్లేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జలంపల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు చిప్పకుర్తి మల్లేష్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గద్దల బానేష్, మంతెన మల్లేష్ ,మాదిగ నక్క అంజన్న, చకినారపు మల్లేష్, రాసపాక మల్లేష్ , ఇరువురాల మల్లేష్ , వేల్పుల సతీష్ , అట్లపురం రాయమల్లు, ఎంఎస్ఎఫ్ జిల్లా ఇన్చార్జి చిప్పకుర్తి సతీష్, ఎమ్మార్పీఎస్ సివియర్ నాయకులు గాలిపెల్లి సత్యనారాయణ, తగరం శ్రీనివాస్ , అవునూరి భూమయ్య త దితరులు పాల్గొన్నారు .

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆర్టిఐ -2005

**తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా కాశీ సతీష్ కుమార్**



మంచిర్యాల ,13,అక్టోబర్ (ప్రజాజ్యోతి ): హైదరాబాద్ లో ని రవీంద్ర భారతి లో ఆదివారం సాయంత్రం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యం లో వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్,రాష్ట్ర అధ్యక్షులు సూర స్రవంతి అల ఆధ్వర్యం లో జరిగిన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి అన్ని జిల్లాల నుంచి ప్రజలు తరలి వచ్చారు. మంచిర్యాల జిల్లా కు బెల్లంపల్లి పట్టణానికి చెందిన కాశీ సతీష్ కుమార్ ని రాష్ట్ర అధికార ప్రతినిధి గా ఎన్నుకున్నారు .ఆయన చేస్తున్న సేవలను గుర్తించి అతనికి ఈ పదవి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన రిటైడ్ జడ్జి నేరెళ్ల మల్యాద్రి ,సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ భూపాల్ ,సీనియర్ హై కోర్ట్ న్యాయవాది నర్సింహరావు ల చేతుల మీద సతీష్ కుమార్ కి శాలువా తో సత్కరించి మెమెంటో ను అందించి ఈ పదవి ని ఇచ్చారు . ఈ కార్యక్రమంలో కాశీ సతీష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం లో ఉన్న ప్రతి గ్రామానికి సమాచార హక్కు చట్టం గురించి అవగాహన కల్పించాలని, ప్రతి గ్రామం లో అవగాహన సధస్సు లు పెట్టాలని,ప్రజల సమస్యల కోసం పని చేస్తానన్నారు . రాష్ట్రం లో జరుగుతున్న అవినీతి ని నిర్మూలిస్తానన్నారు.ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి లు గా జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లపు వెంకటేశం,జాతీయ ఉపాధ్యక్షులు గోపినాధన్ కట్టేకోలా, సినీ నటుడు రాజ్ కిరణ్,రాష్ట్ర కార్యదర్శి కండె సాగర్, ఉమ్మడి ఆదిలాబాద్ ఇంచార్జ్ మల్లపు రాజు ప్రకాష్ పటేల్,మంచిర్యాల జిల్లా ఇంచార్జ్ బెంజిమెన్ తదితరులు పాల్గొన్నారు.




## ఖేలో ఇండియా బాక్సింగ్ పోటీల్లో మంచిర్యాల జిల్లా క్రీడాకారుల అత్యంత ప్రతిభ

మంచిర్యాల ,13,అక్టోబర్ (ప్రజాజ్యోతి ): హనుమకొండ లో ఈనెల 10 నుంచి 12 వరకు నిర్వహించిన తెలంగాణ నిర్వహించిన జూనియర్ స్థాయి బాల బాలికల రాష్ట్రస్థాయి జె.ఎన్.ఎస్ స్టేడియం బాక్సింగ్ హాల్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాక్సింగ్ పోటీల్లో, ఖేలో ఇండియా బాక్సింగ్ పోటీల్లో మంచిర్యాల జిల్లా క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబరిచారు. అందులో బాలికల విభాగంలో క్రితి అగర్వాల్ (50 -52) కేజీల బరువులో గోల్డ్ మెడల్ సాధించింది అరుణాచల్ ప్రదేశ్ లో ఈనెల 28 నుంచి నవంబర్ 3 వరకు జరిగే స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక అయిందని బాక్సింగ్ కోచ్ సిహెచ్.రాజేష్ సోమవారం తెలిపారు. బాలుర విభాగంలో ఎం.డీ ఉబైద్ ఖాన్ 52 నుంచి 54 కేజీల విభాగంలో బ్రౌజ్ మెడల్, సిహెచ్. జగదీశ్వర్ 57 నుంచి 60 కేజీల విభాగంలో బ్రౌజ్ మెడల్, బి అనురాగ్ 60 నుంచి 63 కేజీల విభాగంలో బ్రౌజ్ మెడల్, పి చరణ్ 66 నుండి 70 కేజీల విభాగంలో బ్రౌజ్ మెడల్ సాధించారని కోచ్ తెలిపారు .ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను, బాక్సింగ్ కోచ్ ను మంచిర్యాల జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రెటరీ ఎ.డి .యాకుబ్ , మంచిర్యాల జిల్లా క్రీడల అధికారి జి.హనుమంత్ రెడ్డి లు అభినందించారు .

## పది అయినా తెరుచుకొని గిరిజన పాఠశాల

**పాఠశాల వద్ద విద్యార్థులు సారు కోసం ఎదురుచూపు, ఉపాధ్యాయుడు బడికి దుమ్మా**



వాంకిడి, అక్టోబర్13( ప్రజా జ్యోతి ): కుమురం భీం ఆసిఫాబాద్ మండలం బానర్ గుంది టి డబ్ల్యూ పి ఎస్ గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయుడు పది అయినా రాకపోవడం విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది, గొల్లం వేసి ఉంది, విద్యార్థులు సారు రాక కోసం ఎదురుచూపులు ఉపాధ్యాయుడు రాకపోవడంతో విద్యార్థులు రోడ్లపై ఉన్నారు,గతంలో ఈ పాఠశాలపై ఫిర్యాదు చేసినప్పటికీ పాఠశాల ఉపాధ్యాయుడు వైఖరి మార్చుకోవడం లేదు, ఎస్ ఆర్ పి తనిఖీలు చేయడం లేదు, మండలంలో ఇష్ట రాజ్యాంగ గిరిజన ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాలకు సమయపాలన పాల్పించకుండా దుమ్మాలు కొడుతున్నారు,వారిపై జిల్లా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాము, బానర్ గొంది పాఠశాల ఉపాధ్యాయుడు సమయపాలన పాటించకుండా ఇష్టారాజ్యంగా దుమ్మా కొడుతున్నారూ దీనితో గిరిజన విద్యార్థులు విద్యకుదూరం కావాల్సి వస్తుంది, లక్షల జీతాలు తీసుకుంటూ గిరిజన విద్యార్థులకు విద్యని దూరం చేస్తున్నారు,బానర్ గొంది పాఠశాల తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరుతున్నాము. అదేవిధంగా జిల్లాలో గిరిజన ఆశ్రమ పాఠశాలలపై తనిఖీలు నిర్వహించాలని సమయపాలన పాటించని మరియు దుమ్మాలు కొడుతున్న ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము, ఈ కార్యక్రమంలో గొడిసెల కార్తీక్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దుర్గం నిఖిల్ జిల్లా ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో భరోసా లేక రైతు గడల మొండి ఆత్మహత్య



మంచిర్యాల/చెన్నూర్ ,13,అక్టోబర్ (ప్రజాజ్యోతి) : కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంతో భరోసా లేక రైతు గడల మొండి ఆత్మహత్య అని సి పి ఎం పార్టీ నాయకులు అన్నారు .రైతు కుటుంబాన్ని సిపిఎం పార్టీ బృందం సోమవారం పరామర్శించించారు .రైతు ఆత్మ హత్య కాదని, ప్రభుత్వాలు చేసిన హత్యనే అని, మొండి కుటుంబాన్ని ప్రభుత్వాలు ఆదుకోవాలని, 60 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని, వరద ముంపులో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని సిపిఎం పార్టీ చెన్నూర్ మండల కార్యదర్శి నాయకుడు బొడెంకి చందు డిమాండ్ చేశారు .చెన్నూరు పట్టణానికి చెందిన రైతు గడల మొండి తన పంట వరద గుంపులో నష్టపోవడం మూలంగా అప్పులు చెల్లించలేని దుస్థితి ఏర్పడడంతో గడ్డి మందు తాగి చనిపోవడం జరిగిందని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వరద ముంపులో నష్టపోయిన రైతులను ఆదుకుంటే ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. గత ఐదు సం.రాలుగా ఈ ప్రాంతంలో రైతాంగం ప్రాణహిత, కాళేశ్వరంతో పాటు భారీ వర్షాలతో వరద ముంపులో పంటలు నష్టపోయి లక్షలాది రూపాయలు నష్టపోయి వేమనపల్లి,కోటపల్లి, చెన్నూరు,జైపూర్ రైతులు అప్పుల పాలైపోయారన్నారు. కానీ గత,ప్రస్తుత ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా రైతులకు నష్టపరిహారం చెల్లించలేదు. రైతులు అప్పుల పాలై ఏం చేయాలో తోచక అనేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వాలు చోద్యం చూసుకుంటూ వస్తున్నాయని, దీని మూలంగానే నేడు గడల మొండి ఆత్మహత్య చేసుకోవడానికి కారణం అయ్యిందన్నారు. ప్రభుత్వాలు సకాలంలో స్పందించి నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇచ్చి భరోసా కల్పిస్తే నేడు ఒక కుటుంబం అనాధ కాకపోయేదని, రైతు ఆత్మహత్య ప్రభుత్వాలు చేసిన హత్యనే అన్నారు. గత ఐదు సంవత్స రాలుగా నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం ఇచ్చి,వారు బ్యాంక్ ల నుంచి తీసుకున్న అప్పులను మాఫీ చేసి రైతులను ఆదుకో వాలన్నారు. గడల మొండి కుటుంబాన్ని పరామర్శించిన వారిలో ఇకా సిపిఎం నాయకులు దాసరి రాజేశ్వరి, శ్యామల ఉమారాణి,కరింభీ,సిడం సమ్మక్క, కుందారావు చంద్రన్న, బోయిరె రమాదేవి పాల్గొన్నారు.

# గుండ మల్లేష్ సేవలు చిరస్మరణీయం



రామకృష్ణాపూర్, అక్టోబర్ 13(ప్రజాజ్యోతి): మాజీ ఎమ్మెల్యే గుండా మల్లేష్ సేవలు చిరస్మరణీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాసు లు అన్నారు. రామకృష్ణాపూర్ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సోమవారం గుండా మల్లేష్ ఐదవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి గుండా మల్లేష్ తన జీవిత కాలం పూర్తిగా ప్రజా ఉద్యమాలతోనే గడిపిందని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం సింగరేణి కార్మికుల హక్కులకోసం జరిగిన ఉద్యమాలకు పెద్దన్న పాత్ర వహించారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో శ్రీకృష్ణ కమిటీకి ఎలాంటి షరతులు లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ లో పేద ప్రజల సమస్యలపై నిలదీసేవారని, నిజాయితీకి మారు పేరు గుండా మల్లేష్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, కాదండి సాంబయ్య, ఎగుడ మొండి, సిపిఐ నాయకులు, మద్దెల శంకర్, బోయపోతుల కొమురయ్య ,తోకల రాజన్న కుర్మ రమేష్, గొడిసెల గురువయ్య, పొలవేన చందర్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచారహక్కు చట్టం అమలు దినోత్సవం లో భాగంగా ఆర్టిఐ కార్యకర్త స్వర్గీయ అజీమ్ పేరుతో దరఖాస్తులు ఆవిష్కరణ



సిర్పూర్ (టి): అక్టోబర్ 13, ప్రజాజ్యోతి న్యూస్: కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ మండల కేంద్రంలో సమాచార హక్కు చట్ట అమలు దినోత్సవాన్ని పురస్క సహ చట్టం అమలులో భాగంగా జాతీయ వారోత్సవలను పుర స్కరించుకొని ఆర్టి సందర్భంలో ఆర్టిఐ ఆక్టివిస్టు మొహమ్మద్ అష్రఫ్ ఇంట్లో సమా చార హక్కు రక్షణ చట్టం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం అమలు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం సమాచార హక్కు రక్షణ చట్టం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ కబీర్ అహ్మద్, కార్యదర్శి వంగిరి ప్రవీణ్, అడ్వైజర్ రామ్టెంకి కృష్ణ, ప్రచార కార్యదర్శి దుర్గం శ్రీనివాస్, సహా య కార్యదర్శులు లింగన్న,జా యింట్ సెక్రెటరీ అఖిలేష్,మండల ఉపాధ్యక్షులు దామోదర్, సిర్పూ ర్ (టి)మండలం అధ్యక్షులు ఫయాజుద్దీన్, ఆర్టిఐ కార్యకర్త శరత్ చంద్ర లతో కలిసి ఎం సి ఆర్, హెచ్ఆర్డి ట్రైనర్ అష్రఫ్ సమాచార హక్కు రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్ మాట్లాడుతూ! రోడ్డు సేఫ్టీ కోసం ఆర్టిఐ కార్యకర్త స్వర్గీయ అజీమ్ పేరుతో దరఖాస్తులు ఆవిష్క రించారు. ఇటీవల రోడ్డు ప్రమా దంలో ఆర్టిఐ కార్యకర్త అజీమ్ మృతి చెందడం బాధాకరమని వారు లేని లోటును జీర్ణించుకోలేక పోతున్నామని అన్నారు. అదేవిధంగా ఎం సి ఆర్ హెచ్ ఆర్ డి ట్రైనర్ ఆర్టిఐ యాక్టివిస్ట్ మొహ మ్మద్ అష్రఫ్ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై కాలు ఫ్రాక్చర్ తో నడువా లేని స్థితిలో మంచా నికి పరిమితం బాధాకరమని అన్నారు. జిల్లా మెజిస్ట్రేట్ జిల్లా కలెక్టర్ జిల్లాకు రాజని ఈ రాజు రాజు లాగా వ్యవహరించడం లేదని మహమ్మద్ అన్నారు. జిల్లా కలెక్టర్ కు జిల్లాలో ఎన్ని కమిటీలు ఉంటాయో తెలుసో తెలువదు కానీ కమిటీలు జిల్లా కలెక్టర్ జవాబుదారీగా బాధ్యతగా సేవలు అందించడం లేదని ఆర్టిఐ ఆక్టివిస్ట్ అష్రఫ్ ఆరోపించారు. రోడ్ సేఫ్టీ కమిటీలో జాబుదారీగా పని చేస్తే ఎలాంటి ప్రమాదాలు జరగవు అని అన్నారు ఆర్టిఐ కార్యకర్త స్వర్గీయజీమ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెంది ఇన్ని రోజులైనప్పటికీ రోడ్ సేఫ్టీ అధికారులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని రోడ్ సేఫ్టీ కమిటీలో జవాబుదారీగా విధులు నిర్వహిస్తే ఎలాంటి ప్రమాదాలు సంభవించవని అన్నారు.



# ఫారెస్ట్ అధికారులు సాగు భూముల జోలికి రాకుండా చర్యలు తీసుకోవాలి

కాసిపేట అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి): సాగు చేసుకుంటున్న భూముల్లోకి ఫారెస్ట్ అధికారులు వచ్చి అటవీ భూమంటూ ఇబ్బందులు పెడుతున్నారని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, తహసీల్దార్ సునీల్ కుమార్‌కు ఆత్మ చైర్మన్ రైతు సత్తయ్య ఆధ్వర్యంలో వేర్వేరుగా పెద్దనపల్లి రైతులు వినతిపత్రం అందజేశారు. ఫారెస్ట్ శాఖ తమ జోలికి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు1977లో రైతులకు లావన్ పట్టా సర్టిఫికెట్లు జారీ చేశారని, అప్పటి నుంచి ఆ భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని పేర్కొన్నారు. ఎస్టీ, ఎస్సీలకు అందించిన భూమి అటవీ శాఖదని భయభ్రాంతులకు గురి చేస్తూ ఇబ్బందులు పెడుతున్నారాని వాపోయారు . ఈ కార్యక్రమంలో మేడ సమ్మయ్య, మడిపెల్లి తిరుపతి, దేవక్క, ధర్మయ్య, వెంకటస్వామి, తిరుపతి, రామకృష్ణ, నర్సయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు మంచిర్యాల జిల్లా పర్యటన



మంచిర్యాల ,13,అక్టోబర్ (ప్రజాజ్యోతి ): బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు నేడు మంచిర్యాల జిల్లా పర్యటన కు రానున్నారని జిల్లా బిజెపి నాయకులు భారతీయ జనతా పార్టీ జిల్లా కన్వీనర్ మీడియా సెల్ పల్లి రాకేష్ తెలిపారు . రాష్ట్ర అధ్యక్షులు షెడ్యూల్ ప్రకారం హైదరాబాద్ నుండి తెలంగాణ ఎక్స్ ప్రెస్ రైలులో ఉదయం 10 గంటలకు మంచిర్యాల రైల్వే స్టేషన్ కు చేరుకుంటారని, మంచిర్యాల పట్టణం హోటల్ నార్త్ ఇన్ లో బస చేస్తారని ,ఉదయం 11.30 గంటలకు వేమనపల్లి మండలం నీల్వాయి గ్రామానికి చేరుకొని కాంగ్రెస్ నాయకులు వేదింపుల వల్ల ఆత్మ హత్య చేసుకున్న బీజేపీ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏట మధుకర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని, అనంతరం పత్రిక విలేకరులతో మాట్లాడతారన్నారు .మధ్యాహ్నం 1 గంటలకు చెన్నూర్ పట్టణం లో మధ్యాహ్నం 2.30 కు రామగుండం పోలీస్ కమిషనర్ ను కలుస్తారని, అనంతరం హైదరాబాద్ తిరుగు ప్రయాణం అవుతారని తెలిపారు .

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుంది



కాసిపేట అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి): కాసిపేట మండలం కొండాపూర్ (యాప)లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రత్నం ప్రదీప్ మాట్లాడుతు స్థానిక ఎన్నికల లో బిఆర్ఎస్ తమ ఉనికి నీ కాపాడుకోవడానికి బాకీ కార్డులు అని ఊరూరా తిరుగుతున్నారు అని అన్నారు గత 10 సం లో ప్రజలకు ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదో బిఆర్ఎస్ నాయకులు తెలపాలని అన్నారు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఒక రేషన్ కార్డు ఇచ్చిన దకాదలు లేవు అని తమ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు మాత్రమే అవుతుందని ఇంకా 3 సంవత్సరాల సమయం ఉంది అని ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు రౌతు సత్తయ్య మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాల లో గెలుస్తుందని అన్నారు గోలేటి స్వామి దుర్గం ప్రవీణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం లో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని ఇప్పుడు ఏ ఊరికి వెళ్లిన ఇందిరా ఇళ్లు కనిపిస్తున్నాయని అని అన్నారు

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

వాంకిడి అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి ): ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కొమరం భీమ్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనప కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్థాన్ మండలాధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. కెరమెరి మండలం గోయగాం గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ మహిళలు తమ గ్రామము ఏజెన్సీ పరిధిలో ఉన్నందున గిరిజనేతర గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దహెగాం మండలం బిబ్రా గ్రామానికి చెందిన మేడి తిరుపతి గౌడ్ తాను గతంలో కొనుగోలు చేసిన భూమిని తన పేరిట పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం దేవులవాడ గ్రామస్తులు తమ గ్రామం నుండి వెళుతున్న జాతీయ రహదారిపై యు టర్న్ అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. రెబ్బెన మండలం పుంజుమెర గ్రామానికి చెందిన రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు దారి సౌకర్యం కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. సిర్పూర్ టి మండలం లోనవెల్లి గ్రామానికి చెందిన దేవాగడె మయూరి తాను పోస్ట్



గ్రాడ్యుయేషన్ పూర్తి చేసానని, దివ్యాంగురాలు అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైనూర్ మండలం రాసి మెట్ట పంచాయతీ పరిధిలోని సుంగాపూర్ గ్రామానికి చెందిన షెడ్యూల్డ్ తెగల కొలాం వాసులు తమ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. లింగాపూర్ మండలం పిక్లాతండాకు చెందిన రాథోడ్ రవీందర్ తాను తన పొలంలో సాగు చేస్తున్న పంటలను అడవి పందులు ధ్వంసం చేసినందున నష్టపరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తిర్యాణి మండలం నాయకపు కూడా గ్రామానికి చెందిన మార్నేని లక్ష్మి తన పట్టా భూమిలో ఇతరులు అక్రమంగా ఫెన్సింగ్ వేస్తున్నందున తగు చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి.

వాంకిడి అక్టోబర్ 13 (ప్రజా జ్యోతి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కొమురం భీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రధానమంత్రి జన్ మన్ పథకంలో పి లకు ఇండ్ల మంజూరు పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురం భీమ్ జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, లబ్ధిదారులతో మాట్లాడి పనులు ప్రారంభించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. లబ్ధిదారులకు



మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను బేస్మెంట్ లెవెల్ వరకు పూర్తి చేసిన వారి ఖాతాలలో నిధులు విడతల వారీగా జమ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తుందని, లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. స్లాబ్ స్థాయి వరకు పూర్తయిన ఇండ్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలని, మండల కేంద్రాలలో ఆదర్శ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని తెలిపారు.

# మాలి సంక్షేమ సంఘం మాలిల వారోత్సవ జెండా వేడుకలు

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలంలోని గ్రామ పంచాయతీ ఖిరిడీ గ్రామంలో మహాత్మ జ్యోతిబాపూలే మాలిల వారోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు సెండే వాసు గ్రామ అధ్యక్షులు సెండే హనుమంతు గ్రామ పటేల్ లోబడే సంతోష్ యూత్ అధ్యక్షులు సెండే శ్యాంరావు మాజీ ఎంపీటీసీ సెండే రాజ్ కుమార్ మాజీ ఉపసర్పంచ్ సాగర్ ఒమాజీ అన్నారావు వసంత్ రావు మారుతీ చందు శంకర్ మహిళలు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు మాలిలా సంస్కృతి నృత్యం దండారీ కార్యక్రమం సోమవారం రోజున రాత్రి 8 గంటలకు దండారి ఆడడం జరుగుతుంది కాబట్టి వివిధ గ్రామాల నుంచి ప్రేక్షకులు అధిక సంఖ్యలో వచ్చి దండారి కార్యక్రమాన్ని చూడవలసిందిగా కోరుతున్నాం.



## మంచిర్యాల కార్పొరేషన్ 43వ డివిజన్లో కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ

మంచిర్యాల, 13,అక్టోబర్ ( ప్రజా జ్యోతి ): మంచిర్యాల కార్పొరేషన్ 43వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఎండగడుతూ మంచిర్యాల బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గాదె సత్యం ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ కార్యక్రమంలో మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు ,పార్టీ నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు .ఈ సందర్భంగా నడిపెల్లి దివాకర్ రావు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా మోసం చేసే హామీలను ఇచ్చి ,ప్రజలకు దోఖా చేసిందన్నారు .



## తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

మంచిర్యాల ,13,అక్టోబర్ (ప్రజాజ్యోతి ): హైదరాబాద్ కోఠీ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కాన్ఫరెన్స్ హాలు లో ఆదివారం టిసిఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఎండల లక్ష్మీనారాయణ నేతృత్వంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు మంచిర్యాల జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు పైడిమల్ల నర్సింగ్ తెలిపారు. నూతన టిసిఏ రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్, ప్రధాన కార్యదర్శిగా ధరం గురువారెడ్డి, ఉపాధ్యక్షులుగా డాక్టర్ ప్రేమ్ చందర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా నుంచి తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు పైడిమల్ల నర్సింగ్, కార్యదర్శి అల్లం వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి మదే రాజేష్, కో ఆర్డినేటర్ జాడి శేఖర్, కోచ్ అల్లం గౌతమ్ పాల్గొని ఎన్నిక అయిన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీసుల ఆధ్వర్యంలో నాకా బంది.



వాంకిడి, అక్టోబర్ 13( ప్రజా జ్యోతి ) : కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో జిల్లా ఎస్పీ ఆదేశానుసారం రెబ్బెన ఎస్సై వెంకటకృష్ణ, సిబ్బంది మండల కేంద్రంలో నాకా బందీ చేసి వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనదారులకు అవగాహన కల్పిస్తూ ప్రతి వాహనదారుడు సరైన ధ్రువపత్రాలు, లైసెన్సు, ఆర్ సి, ఇన్సూరెన్స్, రోడ్ టాక్స్, హెల్మెట్, తప్పనిసరిగా వాహనంతోపాటు కలిగి ఉండాలని అవగాహనా కల్పించారు. సరైన దురవపత్రాలు లేని వాహనదారులకు చాలాన్లు విధించారు.

